నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
2 జులై 2017

బోనమెత్తిన తెలంగాణ



లోపలి పేజీల్లో...

3వ పేజీలో





15 వ పేజీలో



చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు

ఈ ఏడాది చివరినాటికే ఇంటింటికి మంచినీరు ఇస్తామంటున్నారు తెలంగాణ మంత్రి హరీష్ రావు. కామెంట్ ప్లీజ్

చాలా సంతోషం. ముఖ్యంగా ఫ్లోరైడ్ పీడిత నల్లగొండ జిల్లాకు ఇది శుభవార్త. అన్న టైంకు ఇస్తే హర్షించాల్సిందే. కాని తాము చెప్పిన టైంకు ఇచ్చామని చెప్పుకోవడానకి పనులు వేగవంతం చేస్తే, పనుల్లో నాణ్యత లోపించే ప్రమాదం ఉంది. మిషన్ భగీరథ పనుల నాణ్యతలో రాజీపడేది లేదని మంత్రి హరీశ్ రావు పదే పదే చెబుతున్నారు. అలాగే పనుల్లో నాణ్యత లోపించకుండా చర్యలు తీసుకుంటే అభినందనీయం.

సార్ మన అమరావతి యాప్‌ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు. కామెంట్ ప్లీజ్

మంచి పరిణామం. దీనివల్ల రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాల సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంటుంది. రాజధాని ప్రాంతంలో ప్లాట్ల కొనుగోలు వ్యవహారాలు, ఈ యాప్ వల్ల దళారీల ప్రమేయం లేకుండా నిర్వహించుకునేందుకు వీలు కల్గుతుంది. యాప్ తయారు చేయడం ముదావహమే అయినా దాని పట్ల ప్రజల్లో అవహగాహన పెంచాలి. అప్పుడే ఆశించిన ఫలితం దక్కుతుంది.

200 నోట్ల ముద్రణతో చిన్న నోట్ల కష్టాలకు రిజర్వు ఆర్బీఐ చెక్ పెట్టకగల్గుతుందంటారా?

తీరాలనే ఆశిద్దాం. పెద్ద నోట్ల రద్దుతో ఏర్పడిన చిన్ననోట్ల కష్టాలు తీర్చేందుకు భారతీయ రిజర్వు బ్యాంకు మొదటి నుంచి చర్యలు తీసుకుంటూనే ఉంది. అందులో భాగంగానే 200 రూపాయల నోట్ల ముద్రణను ప్రారంభించింది. 500, 1000 రూపాయి నోట్లను రద్దుచేయడంతో, కొత్తగా 2000 కరెన్సీ నోట్లను ఆర్బీఐ మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. అనంతరం 500రూపాయి నోటును కూడా తీసుకొచ్చింది. కానీ ఈ నోట్లే విపరీతంగా మార్కెట్లోకి ప్రవేశపెట్టడంతో చిల్లర సమస్య ఏర్పడింది. దీంతో చిల్లర దొరకక ప్రజలు అవస్థలు పడ్డారు. పెద్దనోట్లు ఉన్నప్పటికీ, ఖర్చు పెట్టలేని స్థితి కూడా నెలకొంది. ప్రస్తుతం ఈ అవస్థలకు చెక్ పెట్టడానికి 200 రూపాయి నోట్లను చలామణిలోకి తీసుకురావాలని ఆర్బీఐ నిర్ణయించింది. కాక పోతే ఇక్కడ బ్యాంకుల పాత్రే కీలకం.

అగ్రికల్చర్ ఆఫీసర్లపై చర్యలు తీసుకుంటే నకిలి విత్తనాల అమ్మకాలు ఆగుతాయంటారా?

మంచి పరిణామం. ఇది ఎప్పుడో జరగాలి. ఇప్పటికే ఆలస్యం అయింది. తెలంగాణ సర్కార్ రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టడంలో విఫలమైన అగ్రికల్చర్ ఆఫీసర్లకు మెమోలు జారీ చేసింది. ఇక్కడ తొంబై మైళ్ల ప్రయాణానికైన మొదట పడేది ఒకే అడుగు. ఆవిషయం గుర్తించాలి. అధికారులే కదా నకిలీ విత్తనాలను అరకట్టాల్సింది. వారి ఉదాసీనత వలన నకిలీ విత్తనాల విక్రయాలు సాగుతున్నాయి. వారు సక్రమంగా డ్యూటీ చేస్తే తీవ్రత ఇంతలా ఉండదు. అయితే ప్రభుత్వం అధికారులపై చర్యలతో ఆగకుండా, నకిలీ విత్తనాలు తయారు చేసే వారిపై క్రిమినల్ కేసులు పెట్టేలా చట్టంలో సవరణ తెస్తే ఇంకా మంచి ఫలితం ఉంటుంది.

ఇక ప్రాంతీయ భాషల్లో కూడా రైలు టిక్కెట్లు..కామెంట్ ప్లీజ్.

ఇది నిజంగా మాతృభాష మినహా ఇతర భాషలు తెలియని వారికి సంక్రాంతి కానుక. ఇప్పటి వరకు రైలు టికెట్ మీద ఆంగ్లం, హింది భాషల్లో మాత్రమే వివరాలు ఉండేవి. దీంతో పెద్దగా చదువుకోని రైలు ప్రయాణికులు వివరాలు కోసం పక్కవారని సంప్రదించాల్సి వచ్చేది. ఇక మీదట ఆబాధ తప్పుతుంది. సంక్రాంతిలోగా రైలు టిక్కెట్‌పై వివరాలను హిందీ, ఇంగ్లిషుల్తో పాటు ఆయా జోన్లకు చెందిన ప్రాంతీయ భాష్లో కూడా ముద్రించే ప్రయత్నం చేస్తామని రైల్వే బోర్డు ప్రకటించడం హర్షదాయకం.

సార్...జీఎస్టీ లాంచింగ్ సమావేశం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో 30 అర్ధరాత్రి నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటి?

జులై 1 నుంచి జీఎస్టీ అమలులోకి రాబోతుంది. అందుకే జూన్ 30న అర్ధరాత్రి సమావేశం నిర్వహిస్తున్నారను కుంటా. అయితే పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించడం మాత్రం చరిత్రాత్మకమే. కేంద్రం ఉద్దేశ్యం కూడా అదే కావచ్చు. ఎందుకంటే ఈ బిల్లు చారిత్రాత్మకం అంటూ బీజేపీ చాలా సార్లు చెప్పింది. ఇక ఏడు దశాబ్ధాల స్వతంత్ర భారతంలో మొదటి సారిగా దేశానికి స్వాతంత్ర్యం లభించిన సందర్భంగా 1947 ఆగస్టులో 15 అర్ధరాత్రి పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో సమావేశం జరిగింది. 1972లో సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు, 1997లో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఈ హాల్‌లో జరిగాయి. జీఎస్టీ సమావేశం నాలుగోది. ఆవిధంగా చూస్తే జీఎస్టీ లాంచింగ్ సమావేశం చారిత్రకమే కదా!

సార్..ఇటీవలి కాలంలో మీడియా రాజకీయాల కంటే సినిమాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లుంది?

మీరు అన్నది పూర్తిగా నిజం కాదు. అలాగని నిజం లేక పోలేదు. ఇక్కడ ఒక్కటి గమనించాలి. మీడియా ఉంది ప్రజల కోసం. ప్రజల అభీష్టాలకు అనుకూలంగా వార్తలు అందివ్వాల్సిన బాధ్యత మీడియాది. అదే పని చేస్తోంది మీడియా. కాక పోతే కొందరు సినిమా వాళ్లు మీడియాలో కావాలనే ఎక్కవగా ప్రచారం చేయించుకుంటున్నారు. అనిపిస్తోంది. అది చూసి మీరు ఇలా అడిగుంటారు. కాని మీడియా ప్రజా పక్షాన నిలబడి తన పాత్ర తను పోషిస్తోంది. ఇందులో ఎలాంటి అపోహలకు తావులేదు.

మెయిల్ అడ్రస్
SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072


సెటైర్

మందోపదేశం!

సాయంత్రం ఆఫీస్ నుంచి త్వరగా ఇంటికి వచ్చి, రిఫ్రెష్ అయ్యాక ఆలా ఆరుబయట సోఫాలో కూర్చొని సేదదీరుతున్నా. ఇంతలో మా ఔట్ హౌజ్‌లో నుండి కేకలు పెడబొబ్బలు వినిపించాయి. ఏమైందబ్బా అంటూ అటు తలతిప్పి చూశా. మా తోటమాలి గుర్రాన్నెక్కి ఉన్నట్లుంది. వాళ్లావిడను చితక బాధుతున్నాడు. ఆవిడ మొత్తుకుంటుంది. సరే భార్యాభర్తల బాగోతం మనకెందుకని అక్కడి నుంచి లేచి ఇంట్లోకి వెళ్లా. మనం తప్పుకున్నా సమస్య మనల్ని వెతుక్కుంటూ వచ్చింది. మొగుడు కొట్టే దెబ్బలకు తట్టుకోలేక, తోట మాలి భార్య ఏడుస్తూ మా ఇంట్లోకి వచ్చింది.

ఇక్కడకు వస్తే , తోటమాలి తాగి లోనికి రాడనే నమ్మకం పాపం. కాని వాడికి కాస్త డోస్ ఎక్కువైనట్లుంది.. ఒసేయ్ ..,సార్ ఇంట్లో ఉంటే లోనికి రాననేగా నీధైర్యం. ఎంత సేపు ఉంటావో ఉండు. నేను ఇక్కడే కూర్చుంటా అంటూ, మా గుమ్మం వరకు వచ్చి కూర్చున్నాడు. హమ్మయ్య అంటూ థ్యాంక్స్ చెప్పుకున్నా దేవునికి మనస్సేలో.. వాడు తాగిన మైకంలో కూడా నాకు కాస్త విలువిచ్చినందుకు.

ఇంతలో వంటింట్లోంచి మా ఆవిడ వచ్చింది బయటకు. ఏమండీ వాడ్నికాస్త మీరన్న భయపెట్టండి. ప్రతిరోజు ఇదే గొడవ. మీరు వచ్చేవరకు వాడిని అదుపు చేయలేక చస్తున్నా. అంటే ప్రతిరోజు తోటమాలి తాగిరావడం, పెళ్లాన్ని చితక బాధడం పరిపాటి అయిందన్న మాట అని మనసులో అనుకుని, రంగీ (తోట మాలి భార్య) వాడు రోజూ తాగుతాడా? అని అడిగా. లేదండి ఆదివారం మాత్రం తాగేవాడు. వారం పది రోజులుగా ం ో జూ



తాగుతున్నాడు. అంది రంగి. నాకేం పాలుపోలేదు. ఎలాగైనా సమస్యకు చెక్ పెట్టాలని నిర్ణయించుకుని బయటకు వచ్చా. అంత మైకంలోను వాడు లేచి నిలబడి నాకు నమస్కరించాడు. హమ్మయ్య..వాడు స్పృహలోనే ఉన్నాడనుకుని, దగ్గరకు వెళ్లా. అతి కష్టమీద అతన్ని లాన్‌లోకి తీసుకెళ్లి వివరాలు అడిగా. తాను రోజు తాగుతున్నానని భార్య తిట్టిందట. వాడికి కాలింది చేయి చేసుకున్నాడు. అదీ అసలు విషయం.

అవును రోజు తాగితే ఆరోగ్యం పాడవుతుంది కదా అంటూ నచ్చచెప్పి చూసేప్రయత్నం చేసా. రంగిని తిట్టొద్దని చెబుతానని చెప్పి తర్వాత. నా హామీతో కాస్త స్థిమిత పడి, ఆరోగ్యం చెడిపోతే ..ప్రభుత్వం ఈ సారా కొట్లు ఎందుక పెడుతుంది బాబూ. అవిలేక పోతే నేను తాగునుగా అంటూ ఎదురు ప్రశ్న వేశాడు. అంతే కాదు, ఈ మధ్య ప్రభు త్వం 30వేల మందికి ఒకటి చొప్పున బార్లకు లైసెన్స్ కూడా ఇచ్చింది. ఇంతకు ముందు మందు కావాలంటే రెండు మూడు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సివచ్చేది. కాని ప్రస్తుతం నేను పనికి వెళ్లి వచ్చేదారిలోనే ఉంది. అంటూ తూలి పడిపోయాడు..రంగిని పిలిచి వాన్ని ఇంట్లోకి తీసుకెళ్లమి చెప్పి వచ్చి సోఫాలో కూర్చున్నా. కాని నా మసంతా బార్లు, తోటమాలి విసుర్లు కళ్లముందు కనిపిస్తున్నాయి.

నాకు మతిపోయింది. వీడికి లోక జ్ఞానం ఉంద ఎనుకున్నా. కాని వాడు సంధించిన ప్రశ్నలు నన్ను తికమక పెట్టాయి. నిజమే.. మందు అందుబాటులో లేక పోతే..వారానికి ఒకరోజు తాగినోడు, ప్రస్తుతం రోజూ తాగుతున్నాడు. దీంతో వాడి వళ్లు, ఇల్లు గుల్ల అవుతుంది. ప్రభుత్వాలకు మద్యం మీద వచ్చే ఆదాయం ఎక్కువ. అలాగని ప్రజలతో తాగించి, వచ్చే ఆదాయంతో ప్రభుత్వాన్ని నడపాలను కోవడం మంచిది కాదు. పోనీ మద్య నిషేధం అమలు చేస్తే, మద్యం ప్రియులు పొరుగున తెప్పిం చుకుంటారు. లేదంటే మద్యం స్మగ్లింగ్ జరుగుతుంది. ఇది గతంలో అనుభవమే. అలాగని 30వేలమందికి ఒక బార్ అంటూ లైసెన్స్ ఇవ్వడం ఏంటి? తాగుడుకు బానిసలైన వారు ఎక్కడున్నా వెళ్లి తాగుతారు,.కాని మా తోట మాలిలాంటి వారు మాత్రం ప్రభుత్వ విధానం వల్ల తాగుబోతులుగా మారడం ఖాయం..మాతోటమాలి పడిపోయాక కూడా మత్తులో ఇంకో విషయం వాగాడు. మందు అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం, అదే చేత్తో 30వేల మందికో దవాఖానా, 30 వేలమందికో పోలీస్ స్టేషన్ కూడా ఏర్పాటు చేస్తే ఇంకా బాగుంటది. నిజమే.. వాడు తాగి వాగినా నిజమే వాగాడు. నాకు మందోపదేశం చేశాడు. బార్‌ల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం లాగే, వైద్యం, శాంతి భద్రతల విషయంలో తీసుకుంటే బాగుంటుంది. కాని బార్ వల్ల మస్తు ఆదాయం వస్తది. మరి హాస్పిటల్స పోలీస్ స్టేషన్స్ వల్ల రాదు మరి. ఇలాంటి గొంతెమ్మ కోర్కె కోరడం తప్పుకాక పోయినా..తప్పే ! ఎందుకంటే ఈ విషయంలో బార్లకు ఉన్న నిబంధనే వైద్యానికి,శాంతి భద్రతలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వానికి ముఖ్యంగా సీఎంకు కోపం వస్తుంది. పెద్దలకు కోపం తెప్పించేలా ప్రవర్తించడం తప్పు కదా?

శిశువు హాయిగా నిద్రించే ఉయ్యాల, మృతుడు శాశ్వతంగా నిద్రించే సమాధి, ఈ రెంటిపైనా మెరిసే తార మానవుడి ఆశ. -అరవింద యోగి

నవకవిత్వం

అడుగుజాడలు

కదిలిస్తే.. పగిలేందుకు సిద్ధంగా ఉన్న
కన్నీటి కుండలే..!
అదిలిస్తే... వర్షించేందుకు సిద్ధంగా ఉన్న
కారుమేఘాలే...!!
పంటి బిగువున స్వేచ్ఛను తొక్కిపట్టుకున్న నడిచే జీవచ్ఛవాలే...!
తీరం ఉన్నా, చేరేందుకు ఆరాట పడని అలుపెరగని కెరటాలే..!!
ఎన్ని కథలకు అక్షరాల అరువు కావాలో ...
అన్ని గాథల గ్రంథాలయాలు..
జీవిత తిరగమోతల... ఘాటైన మసాలాలు..
విషాద ముగింపులకు ఆముఖాలు...
ప్రేమ మైకం ముంచిన వెర్రితనాలు..
కట్టుకున్నోడి కొరకొర చూపుల కాలిన చికెన్ పీసులు..
ఆలి గేలి చేసిన అభాగ్యపు మగతనాలు...
ఏ చరిత్ర లోనో ఎందుకూ..
ఏ మేను తరచి చూసినా ఏముంటోంది, గర్వకారణం...!
నిస్తేజ జీవితాల మైదానాలు
నేలపై పారాడే కడలి తరంగాలు...
అంతర్మధనంలో గూడుకట్టుకున్న భావాల చెలమలు..
కలం రెక్కలు కట్టుకున్న స్వేచ్ఛా విహంగాలు...
అక్షరాలే దారప్పోగులై నింగని తాకుతున్న పతంగాలు...
విజ్ఞాన గనుల నుండి పుట్టుకొస్తున్న మాణిక్యాలు..
విశృాఎంఖలాలను నిలదీస్తున్న విప్లవ జ్యోతులు..
లోకం పోకడలను కలంపోటుతో నిలదీస్తూ..
సమాధుల్లా బ్రతుకీడుస్తున్న సమాజాల కాటికాపరులు
ఆలోచనల పుట్టలు..ఆవేశపు వడగాలులు..
అందరూ తమవారే అని అనుకునే అమాయక ధ్వజాలు
సమాజం కోసం కలం కత్తిగ మార్చి యుద్ధం చేసే గెరిల్లాలు
మాయామర్మం తెలియని మాలోకాలు...
ప్రపంచంకి పట్టని అక్షర శిల్పులు
తమ లోకం వారిని వెతుక్కుంటూ ..
సంబరపడే అల్ప సంతోషులు..
వారికి వారే ఆత్మీయులు...
చిరునవ్వు వెనుక బడబాగ్ని బంధించి..
నవ్వుతూ బ్రతికేటి నిప్పుల కుంపట్లు .. నా నేస్తాలు...
కవి అన్న చిన్న పదానికి ..అంకితమై
అహరహం అక్షర సేద్యం చేసే కర్షకులు..
అందరు ఉన్నా ఒంటరిగా మిగిలే అనాథలు..
భావి తరానికి బాసటై..
బాటలుగా మారే అక్షరాల అడుగుజాడలు..!

– కరణం కళ్యాణ్ కృష్ణ కుమార్



రన్నింగ్ వాయిస్

చాలా బాగుంది...

సార్ సండే కవర్ స్టోరీ చాలా బాగుంది. నిజంగానే శ్రీశ్రీ శ్వాసించిన సమసమాజం మనకు పూరీ రథయాత్రలో కనిపిస్తుంది. రాజు, పేద అనే తేడా లేని ఆచారం శతాబ్దాలుగా కొనసాగడం ముదావహం. మంచి సమాచారం అందించిన దన్యవాదాలు.

మహేందర్, దిల్ సుఖ్ నగర్ హైదరాబాద్

నిక్కచ్చిగా ఉంటున్నాయి

సార్ ..ఛైర్మన్ తో ముఖాముఖిలో ఇచ్చే సమాధానాలు నిక్కచ్చిగా, నిష్పాక్షికంగా ఉంటున్నాయి. ఒక పత్రికాధిపతిగా ప్రకాశరావుగారి సమాధానాలు చూస్తుంటే, మీడియా అంతా ఇలానే న్యూట్రల్ గా ఉంటే, ప్రజల పక్షాన నిలిస్తే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది.

కేకే, సరూర్ నగర్, హైదరాబాద్

ఆధ్యాత్మిక భారతం భేష్

సార్.. ఆద్యాత్మిక భారతం శీర్షికలో ఇస్తున్న స్టోరీలు బాగుంటున్నాయి. చాలా తెలియని ఆలయాలు, ఆద్యాత్మిక విషయాలు తెలియజేస్తున్నారు. థ్యాంక్స్.

రాములు, హైదరాబాద్.

కాలంతో కాంక్షలు..

సార్ ..కూని రాగాలు నిజంగా జీవిత సత్యాలు చాటుతున్నాయి. కాలంతో కాంక్షలు పరుగు పెట్టకూడదు. వయసుతో కోరికలు హద్దు దాటకూడదు.. చాలా మంచి సందేశం.. కూనిరాగాలు చదువుతుంటే సమాజం కళ్లముందు కదలాడుతోంది..

ఆచారి, సికింద్రాబాద్.

వాత్సాయనాయనమ

వాత్సాయనంలోవిలువైన సమాచారిం ఇస్తున్నారు. అది శృతి మించకుండా ఇస్తున్నందుకు దన్యవాదాలు. ఇంకా మంచి సమాచారంతోపాటు, సమస్యలు దానికి పరిష్కారం ఇస్తే బాగుంటుంది.

రామేశ్వర్, వికారాబాద్

కాసుల జ్ఞానం..

కాసులు జ్ఞానం కథ బాగుంది.కథ పెద్దదైనా ఆలోచనాత్మకంగా ఉంది. మంచి కథ అందించినందుకు మీకు, రచయిత ప్రభంజన్ యాదవ్ గారికి కృాఎతజ్ఞతలు

మహేశ్ గౌడ్, షాద్ నగర్, రంగారెడ్డి జిల్లా

తెరవెనుక తారలు..

చాలా మంచి శీర్షిక..హీరోలు,హీరోయిన్లు స్టార్లుగా వెలిగి పోవడానికి కారణం ఈ తెరవెనుక తారలే.

‘కూని’రాగాలు

మనసు విరబూస్తే వసంతం వచ్చినట్టే..!
ఆశయాన్ని సారిస్తే విజయం వరించినట్టే..!!

కరిమబ్బు కరగాలంటే కిరణం రావాలి..!
స్నేహం నిలవాలంటే సహనం వహించాలి..!!


ప్రభావం వ్యక్తిత్వంపై పడకుండా చూసుకో..!
ప్రలోభం మనసును తాకకుండా కాచుకో..!!


విలువలులేని మాటలు అర్థరహితాలు..!
కలువలులేని చెరువులు ఆకర్షరహితాలు..!!


అదుపులో ఉన్నవన్నీ ఆరోగ్యంగా ఉన్నట్టే..!
అహంతో పెంచుకున్నవన్నీ నిర్జీవమైనట్టే...!!


- కూనిరెడ్డి శ్రీనివాస్

ఫ న్ చ్










నా
రు

జ్ఞానం, విజ్ఞానం సంపాదించుకోవాలని అందూ అభిలషించేవారే. అయితే వాటికి మూల్యం చెల్లించడానికి ఇష్టపడేవారెవ్వరూ లేరు. -జువెనల్



చార్లీ చాప్లిన్.. ఈ పేరు వినగానే మనకు తెలియకుండానే నవ్వొచ్చేస్తుంది. విచిత్రమైన వేషధారణతో హాస్యపు జల్లుల్ని కురిపించి ఎనిమిది దశాబ్దాలపాటు హాలీవుడ్‌ని ఏలిన మహానటుడు. టాకీ యుగంలోనూ మూకీ సినిమాలతో సత్తా చాటిన బహుముఖ ప్రజ్ఞాశాలి. అందుకే ఆయనతోపాటు ఆయన చిత్రాలూ నేటికీ ప్రేక్షకుల మదిలో సజీవంగా నిలిచిపోయాయి. ఓవైపు కడుపుబ్బ నవ్విస్తు, మరో వైపు ఆలోచించేలా చేసి విశ్వ ప్రేక్షకుల అభినందనలు పొందిన చాప్లిన్ చిత్రాల గురించి తెలుసుకుందామా...



చాప్లిన్ చిత్రాలు చెరగని ముద్రలు



ద కిడ్: ఓ అనాథ పిల్లాడిని పెంచే క్రమంలో ట్రాంప్ ఎలాంటి ఇబ్బందులు పడ్డారు. దుర్భర పరిస్థితుల్లో ఈ ఇద్దరు ఏం చేశారనే ఇతివృాఎత్తంతో 1921లో చార్లీ చాప్లిన్ నటిస్తూ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన తొలి పూర్తి స్థాయి సైలెంట్ కామెడీ డ్రామా చిత్రమిది. ఈ చిత్రానికి చాప్లిన్ సంగీతం కూడా సమకూర్చారు. చాప్లిన్ తన బాల్య జీవితం ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇది సాంస్కృతికంగా, చరిత్ర పరంగా విశిష్టమైన చిత్రంగా అభివర్ణిస్తూ అమెరికా కాంగ్రెస్ లైబ్రరీలో రిజిస్టర్ చేయబడింది. మూకీ చిత్రాల్లో ఒక గొప్ప చిత్రంగా ప్రశంసించబడింది.

గోల్డ్ రష్: 1898లో జరిగిన క్లోడైక్ బంగారపు వేట కథ ఆధారంగా చాప్లిన్ ఈ చిత్రాన్ని రూపొందించారు. బంగారం కోసం వెతికే క్రమంలో చాప్లిన్ ఓ అందమైన అమ్మాయి ప్రేమలో పడతాడు. ఆమెను ఆకట్టుకునేందుకు ఆయన చేసిన అల్లరి చిల్లరి చేష్టలే ఈ చిత్రం. ఈ చిత్రం రెండు విభాగాల్లో ఆస్కార్‌కి నామినేట్ అయ్యింది.

ద సర్కస్: చిన్నప్పుడు చాప్లిన్ సర్కస్‌లో రాణించాలనే ప్రయత్నంలో కిందపడి పోయాడు. దీంతో అది తీరని కోరికగానే ఉండి పోయింది. ఆ కోరికను సినిమా ద్వారా తీర్చుకోవాలని 'ద సర్కస్' చిత్రాన్ని రూపొందించారు. సర్కస్ చేస్తున్న క్రమంలో అందమైన సర్కస్ రైడర్ మెర్నా కెన్నెడీ ప్రేమలో పడతాడు. ఆమె ప్రేమను గెలవలేక చివరికి ఆమెకు నచ్చిన వాడితో పెళ్ళి జరిపిస్తాడు. అత్యంత హృదయ విదారకంగా ఉండే ఈ చిత్రంలో సాహస భరిత సన్నివేశాలే కాదు, భయం కలిగించే సన్నివేశాలు సైతం ప్రేక్షకులకు హ్యాసాన్ని పంచుతూనే ఉత్కంఠతకు గురి చేస్తాయి.

సిటీ లైట్స్: మూకీ సినిమాలకు కాలం చెల్లిందనుకునే టైమ్‌లో విడుదలైన ఈ చిత్రం సంచలన విజయం సాధించి, ప్రపంచంలోని వంద అత్యుత్తమ చిత్రాల్లో స్థానం సంపాదించింది. అమెరికన్ లైబ్రరీలో రిజిస్టర్ అయ్యింది. 1931లో రిలీజ్ అయిన ఈ చిత్రానికి చాప్లినే కథకుడు, దర్శకుడు, నిర్మాత, సంగీత దర్శకుడు. చాప్లిన్ ప్రియురాలి పాత్రలో వర్జీనియా చెర్రిల్ల్ నటించారు.


మోడ్రన్ టైమ్స్: ఆధునిక కాలంలో మనుషులు యంత్రాలుగా మారుతున్న పరిణామ క్రమాన్ని, యంత్రాల కోరల్లో నలిగిపోతున్న కార్మికుల వైనాన్ని, ఎంత కష్టపడ్డా కార్మికుడికి మిగిలేది ఆకలి, దారిద్ర్యం, మానసిక ఆందోళేనని వ్యంగ్యపూరితంగా ఈ చిత్రం ద్వారా చాప్లిన్ చెప్పారు. చరిత్ర పరంగా, సాంస్కృతిక పరంగా విశిష్టమైన చిత్రంగా కీర్తిస్తూ అమెరికా కాంగ్రెస్ లైబ్రరీలో పొందుపరచబడింది. అయితే ఈ చిత్రంతో చాప్లిన్‌పై కమ్యూనిస్టు అనే ముద్ర పడింది. చాప్లిన్ సినిమాలు కమ్యూనిస్టుల అభిప్రాయాలను వెల్లడిస్తున్నాయని అమెరికా సమాజం కక్షగట్టింది. అప్పటి వరకు చాప్లిన్‌ని నెత్తిన పెట్టుకున్న మీడియా సంస్థలు సైతం ఆయనపై విమర్శనాస్త్రాలను సంధించాయి.


మన్స్యు వర్డాక్స్: అనారోగ్యంతో బాధపడుతున్న భార్యను రక్షించడం కోసం సంపన్న కుటుంబాలకు చెందిన మహిళలను చంపి, వారి వద్ద ఉన్న డబ్బును తీసుకుని భార్యను రక్షించుకోవాలని తపనపడే భర్త ఇతివృత్తంతో రూపొందిన చిత్రమిది. చాప్లిన్ స్వీయ దర్శకత్వంలో నటిస్తూ 1947లో నిర్మించిన ఈ చిత్రం విశేష ప్రేక్షకాదరణ పొందింది.

ద గ్రేట్ డిక్టేటర్: మొదటి ప్రపంచ యుద్ధాన్ని కళ్ళారా చూశారు చాప్లిన్. అక్కడ జరిగిన మారణహోమాన్ని, ఆ పరిస్థితులను ప్రజలు మర్చిపోకముందే రెండో ప్రపంచ యుద్ధానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఆ యుద్ధానికి కారణమైన జర్మనీ నియంత హిట్లర్‌ను ప్రపంచం ముందు అపహాస్యం చేయాలనే ఆలోచన నుంచి పుట్టిందే 'ద గ్రేట్ డిక్టేటర్'. ఇందులో చాప్లిన్ హిట్లర్‌గా, యూదు మంగలిగా నటించారు. నియంత కాళ్ల కింద ప్రజలు ఎలా నలిగిపోతున్నారనేది చూపించారు. హిట్లర్‌గా చాప్లిన్ చేసే ప్రసంగం ఆసక్తికరంగా సాగుతుంది. అదే ఈ చిత్రం సంచలన విజయం సాధించడానికి దోహదపడింది. భారీగా కలెక్షన్లను సాధించిన ఈ చిత్రంతో చాప్లిన్‌పై కమ్యూనిస్టు అనే ముద్ర మరింత బలపడింది.


లైమ్ లైట్: అమెరికాలో చాప్లిన్‌పై వ్యతిరేకత పెరిగింది. యునైటెడ్ ఆర్టిస్టు సంస్థ అప్పుల్లో పడింది. కేసుల్లో ఇరుక్కున్న చాప్లిన్ వాటి నుంచి బయటపడి 18 మాసాలు శ్రమించి 'లైమ్‌లైట్' చిత్రం తీశారు. ఇది చాప్లిన్ జీవితం ఆధారంగా తీసిన చిత్రం. తన జీవితంలో పడ్డ కష్టాలు, అంతులేని బాధలు, ఒంటరి జీవితం, చివరికి మరణం. జీవితంలో ఆశించినవి, ప్రయత్నించినవి, ఎదురైనవి, ఎదుర్కొన్నవి, లభించినవి, లభించనివి.. ఇలా అన్ని అంశాల పై ఈ చిత్రంలో చూపించే ప్రయత్నం చేశారు. చివరికి ట్రాంప్ పాత్ర చనిపోతుంది. అది నిజ జీవితంలో చాప్లిన్ మరణాన్ని సూచిస్తుంది. అందుకే ఇది చాప్లిన్ సినీ కెరీర్‌లోనే ట్రాజెడీ చిత్రంగా నిలిచిపోయింది.

ఏ కింగ్ ఇన్ న్యూయార్క్: న్యూయార్క్ సిటీలో కమ్యూనిస్టు ఉద్యమాలు జరుగుతున్న రోజుల్లో చాప్లిన్ అనుకోకుండా ఓ కమ్యూనిస్టు కుటుంబాన్ని కలుస్తారు.

















అడగకుండా ఇచ్చేది నిజమైన దానం, పాపపు పనుల నుంచి మళ్ళించేవాడు స్నేహితుడు, మంచి స్వభావమే మనిషికి అలంకారం. -సుభాషిత రత్నావళి



తెలుగు చలన చిత్ర ప్రగతికి ఆద్యులనదగిన వారిలో ఒకరైన నిర్మాత, దర్శకుడు చక్రపాణి గారి వ్యక్తిగత జీవితం గురించి, రచయితగా, నిర్మాతగా, దర్శకుడిగా ఆయన విభిన్న శైలి, తత్వాలను గురించి తెలుసుకోవడం అవశ్యం...సామాన్య రైతు కుటుంబం నుంచి పుట్టి అసామాన్య వ్యక్తిగా ఎదిగిన చక్రపాణి విజయా సంస్థ విజయబావుటా రెపరెపలాడించారు. ఆగష్టు 5న ఆయన జయంతి. ఈ సందర్భంగా చక్రపాణి గురించి టూకీగా...




చక్రపాణి విజయగాథలు



చక్రపాణి అసలు పేరు ఆలూరి వెంకటసుబ్బారావు. ఆయన 1908, ఆగస్టు 5 న గుంటూరు జిల్లా తెనాలి, ఐతానగరంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. ఫిఫ్త్ ఫారం తర్వాత జాతీయోద్యమం ఆకర్షించడం వల్ల చదువు మానేసారు. హిందీలో ప్రావీణ్యం ఉండటం వల్ల రచన, అనువాదాలలో అభిరుచి ఏర్పడింది. చిత్రగుప్త, వినోదిని వంటి పత్రికలకు రచనలు పంపేవారు. సుప్రసిద్ధ హిందీ రచయిత వ్రజ నందన శర్మ చక్రపాణి గారి రచనా కౌశలాన్ని గమనించి "చక్రపాణి " అనే కలంపేరుతో రాయమని సూచించడంతో అప్పటి నుంచీ ఆ కలం పేరే ఆయన పేరుగా మారిపోయింది.

1934లో ఆయన ఆరోగ్యం దెబ్బతిని మదనపల్లి శానిటోరియంలో కొన్ని రోజులు ఉన్నారు. ఆపరేషన్ చేసి ఒక ఊపిరితిత్తి తీసివేయడం కూడా జరిగింది. ఇక్కడ పరిచయమైన ఒక బెంగాలీ బాబు దగ్గర ఆయన బెంగాలీ చదవడం, రాయడం నేర్చుకున్నారు. ఆ తర్వాత కూడా మరి కొన్ని పుస్తకాలు సహాయంతో బెంగాలీ భాషా కౌశలాన్ని పెంచుకుని శరత్ నవలలు చాలావరకూ అనువదించారు.

సినిమా రంగ ప్రవేశం: చక్రపాణి మంచి రచయి తగా, అనువాదకుడిగా పేరు సంపాదించడంతో 1939 లో సి.పుల్లయ్య ధర్మపత్ని సినిమా తీయ దలచి కథ రాయమని చక్రపాణికి కబురు చేసారు. ఈ ి స ని ఎ ్ రా పూర్తవుతుండగానే చక్రపాణి భార్య శ్రీమతి రంగమ్మ మరణించారు. ధర్మపత్ని కథ ఎంతో బాగుండటంతో నిర్మాత బి.ఎన్.రెడ్డి కె.వి.రెడ్డితో చక్రపాణి గార్ని సంప్రదించి స్వర్గసీమ చిత్రానికి కథ రాయించదల్చారు. ఆ కథ రాశాక, తెనాలి వెళ్లిపోతానని చక్రపాణి గారంటే తెనాలి వెళ్ళి ఏం చేస్తావు? పుస్తకాలు వేసుకోడమే కదా, ఇక్కడుంటే బి.ఎన్.కె ప్రెస్ లో వేసుకోవచ్చు అన్నారు బి.ఎన్.రెడ్డి గారు. అక్కడితో చక్రపాణి మద్రాసు జీవితం ప్రారంభమైంది.



నాగిరెడ్డితో చక్రపాణి:
బి.ఎన్.కె ప్రెస్‌లో యువ ప్రచురణలు వేస్తున్న సమయంలోనే ఆ ప్రెస్ యజమాని బి.నాగిరెడ్డితో పరిచయం ఏర్పడి, అనతి కాలంలోనే స్నేహంగా మారింది. వారిద్దరూ కలసి 1945లో ప్రారంభించిన ఆంధ్రజ్యోతి, 1947 జులైలో ప్రారంభించిన చందమామ జయప్రదం అయ్యాయి. నాగిరెడ్డి, చక్రపాణిల పేర్లు తెలుగు దేశమంతా మార్మోగాయి.

1949లో నాగిరెడ్డి గారు వాహినీ స్టూడియోని లీజుకు తీసుకుని, పక్కనున్న స్థలం కూడా కొని విజయా స్టూడియోగా తీర్చి దిద్దారు. స్టూడియో సిద్ధం కాగానే సినిమాలు తీయాలని నిర్ణయించడంతో, పూర్తి పల్లెటూరు వాతావరణంతో షావుకారు కథ రూపొందించారు చక్రపాణి. ఈ సినిమాకు అవసరమైన చర్నాకోల, ఉక్కడం గోతాలు, గంటలు మొదలైనవి ఐతానగరం నుంచి తీసుకువెళ్లారట.

> మొహమాటం లేకుండా ఉండటం, ఖచ్చితంగా వ్యవహరించడం కూడా ఆయన అలవాట్లు. మిస్సమ్మ సినిమా కోసం మిస్సమ్మ పాత్రకి ముందు భానుమతి గారిని బుక్ చేసుకున్నాక తర్వాత, ఆమెతో చిన్న పేచీ రావడంతో, (అప్పుడు భానుమతి గారు చాలా పెద్దస్థాయి నటి) నిర్మొహమాటంగా ఆమెను తొలగించి చిన్న చిన్న పాత్రలు వేస్తున్న సావిత్రిని తీసుకున్నారు ఆ పాత్రకి.

షావుకారు చిత్రం విడుదలై ఎంతో పేరు తెచ్చుకోవడంతో, తదుపరి పాతాళభైరవి సినిమా తీశారు. ఆ చిత్రానికి అసాధారణ ఆర్థిక విజయం దక్కడంతో నిలదొక్కుకుని పెళ్ళి చేసి చూడు, మిస్సమ్మ చిత్రాలు తీశారు. ఈ రెండు సినిమాలూ విజయవంతమై నాగిరెడ్డి, చక్రపాణిలకు ఎంతో కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టాయి. తన చిత్రం విడుదలైన వారానికే పరాజయం పొందితే "నూర్రోజులు ఆడిన చిత్రం అని పోస్టరు వేసి కింద (టాగ్ లైన్ లాగా) చిన్న అక్షరాలతో 93 రోజుల క్రితం విడుదలై ఉంటే " అని రాయించి పరాజయాన్ని ఆనందంగా అంకీగరించిన వ్యక్తి ఆయన.

చిత్ర విజయానికి ఆయనకు కొన్ని కొలమానాలు ఉండేవి. చిన్న పిల్లలకు సినిమా నచ్చితే పెద్దవాళ్ళకూ తప్పకుండా నచ్చుతుందని ఆయన విశ్వాసం! గుండమ్మ కథ చిత్రం మొదటి సెట్టు పూర్తి కాగానే నాగిరెడ్డి, ఇతర తెలిసిన కుటుంబాల పిల్లకు 150 మందిని పోగేసి ఆ సెట్టు వేసి చూపించారు. రామారావును సగం నిక్కరుతో చూసి పిల్లలంతా కేరింతలు కొట్టారు. ఇది హిట్టేనయ్యా అని రామారావు గారితో ఆ రోజే చెప్పారట. ఆడియన్సుని ఏడిపిస్తే నిర్మాత ఏడవ వలసి వస్తుంది ఇదీ చక్రపాణి గారి ఉవాచ!

అలాగే గుండెలు బాదుకుని ఏడ్చే ఏడుపుల మీద గానీ, సినిమా పరిభాషలోని మెలోడ్రామా మీద గానీ ఆయనకు నమ్మకం లేదు. తీవ్రమైన సంఘటనల్లో కూడా సునిశితమైన హాస్యం లేకుండా ఆయన కల్పన ఉండేది కాదు. డి.వి. నరసరాజు గారు గుండమ్మ కథ సినిమాలో గుండమ్మకు భర్త ఉంటే బాగుండన్న ఉద్దేశంతో స్క్రిప్టు రాసుకున్నారు. తీరా చివర్లో స్క్రిప్టు చూసిన చక్రపాణి "గుండమ్మకు మొగుడా! వాడెందుకు దండగ కథకు అడ్డం పడుతూ! వాడిని పీకేసెయ్యండి" అన్నారు. నిజంగానే ఆ పాత్ర లోపం లేకుండానే జనం ఆ సినిమాని ఎంజాయ్ చేశారు. ఇలా ఖచ్చితంగా ఉండేవి చక్రపాణి గారి కాలిక్యులేషన్లు!

మొహమాటం లేకుండా ఉండటం, ఖచ్చితంగా వ్యవహరించడం కూడా ఆయన అలవాట్లు. మిస్సమ్మ సినిమా కోసం మిస్సమ్మ పాత్రకి ముందు భానుమతి గారిని బుక్ చేసుకున్నాక తర్వాత, ఆమెతో చిన్న పేచీ రావడంతో, (అప్పుడు భానుమతి గారు చాలా పెద్దస్థాయి నటి) నిర్మొహమాటంగా ఆమెను తొలగించి చిన్న చిన్న పాత్రలు వేస్తున్న సావిత్రిని తీసుకున్నారు ఆ పాత్రకి.

చిత్రంలోని ప్రతి శాఖనూ చాలా ప్రత్యేక శ్రద్ధతో గమనించడం, జనాన్ని రంజింపజేసేలా తీర్చి దిద్దడం చక్రపాణి గారి ప్రకృతి. పాటలు ముఖ్యంగా గ్రామీణ ప్రజలని ఆకట్టుకునేలా ఉండాలని మెలొడీకి ప్రాధాన్యం ఇచ్చేలా సంగీత దర్శకుడితో, రచయితతో చర్చించి, సూచనలిచ్చి పాటల రూపకల్పన ఉండేలా చూసేవారు. అందుకే విజయా వారి పాటలు ఈనాటికీ సంగీత ప్రియుల గుండెల్లో, భద్రంగా ఉన్నాయి. పసుమర్తి కృష్ణ మూర్తి లాంటి నృత్య దర్శకుడికి కూడా "ఏందదీ, ఆ కాలు ఇలా తిప్పితే పోలా? బాగుంటది" అని సలహాలిచ్చేవారు.

నాగిరెడ్డితో కలిసి విజయా ప్రొడక్షన్స్ ద్వారా షావుకారు, పాతాళభైరవి, మాయాబజార్, గుండమ్మ కథ, సి.ఐ.డి, గంగ మంగ అప్పు చేసి పప్పు కూడు,పెళ్ళి చేసి చూడు,మిస్సమ్మ వంటి మరవురాని చిత్రాలను నిర్మించారు చక్రపాణి. సి.పుల్లయ్య గారి ధర్మపత్ని చిత్రానికి, బి.ఎన్.రెడ్డి గారి స్వర్గ సీమ చిత్రానికి కథలను అందించారు.

రచయితగా, నిర్మాతగా, దర్శకుడిగా తన బహుముఖ ప్రజ్ఞాపాటవాలను తెలుగు ప్రజలకు రుచి చూపించి, "చేతికందిన చందమామ"గా పిల్లల హృదయాలలో సైతం చోటు సంపాదించిన చక్రపాణి 1975లో మరణించారు.








తెలుసుకోండి లా

గృహహింస చట్టం పరిధులు



ప్ర: 2008 సంవత్సంలో పెద్దల సమక్షంలో మా బంధువైన ఒక వ్యక్తితో నా వివాహం జరిగినది. 6 నెలల తరువాత మా ఇద్దరి మధ్య కొంత భేదాభ్రిపాయం రావడంతో నన్ను మా పుట్టింటికి పంపించాడు. తరువాత అతను ఎక్కడో వేరే పెళ్లి చేసుకున్నాడని తెలిసింది. నాకు నా భర్త చేసిన మోసాన్ని వివరిస్తూ ఒక న్యాయవాది ద్వారా గృహ హింస చట్టం క్రింద 2009లో వేసిన కేసులో ఇంతవరకు నాకు ఎలాంటి మనోవర్తిగాని, ఉండడానికి నివాసము గాని లభించలేదు. దీనితో నేను కృంగిపోయి ప్రతివారిని సలహ అడుగుతున్నాను. ఇప్పటివరకు నలుగురు న్యాయవాదులను సంప్రదించాను. ప్రతీచోటా అందరికీ అడిగినంత డబ్బులు ఇచ్చుకుంటూ వస్తున్నాను. ఇదేమిటి అని అడుగగా నీయొక్క ఈ.గ.ఇ లో నివాసము అడుగలేదు అని కొంత, తాత్కాలిక మనోవర్తి అడగలేదు అని, నీకు ఏమి రావు అని కొంత... ఇలా రకరకాలుగా చెప్పుచున్నారు.

అయితే మా అత్తమామల సొంత ఇల్లు ఉంది. ఆ ఇంట్లో నివాసం ఉండడానికి నేను ఎలాంటి చర్య తీసుకోవచ్చు? ఈ విషయంలో నా పరిధులేమిటి? వివరించండి.

–నళిని, రాజమండ్రి

జ: మీ పెళ్ళి పెద్దల ద్వారా జరిగినదా లేదా ప్రేమపెళ్ళి చేసుకున్నారా అన్నది ముఖ్యం కాదు. పెళ్ళి జరిగినదా లేదా అనేదే ముఖ్యం. దీనికి గల అధారాలు, సాక్ష్యాలు ఉన్నాయా? లేవా? అన్నది మాత్రమే

ఢిల్లీకి చెందిన ఒక జంటకు సంబంధించిన వైవాహిక కేసును పరిష్కరిస్తు జస్టిస్ అల్తావాస్ కబీర్, జస్టిస్ జె.చలమేశ్వర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు రూలింగ్ ఇచ్చింది. అదే విధముగా భర్త నుంచి విడిపోయిన భార్యకు భర్త ఇంట్లో ఉండే హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

ముఖ్యం. గృహహింస చట్టం రాకముందే విడిపోనప్పటికీ ఈ చట్టం కింద భరణం పొందే అధికారం ఉందని కోర్టు పేర్కొంది. ఢిల్లీకి చెందిన ఒక జంటకు సంబంధించిన వైవాహిక కేసును పరిష్కరిస్తు జస్టిస్ అల్తావాస్ కబీర్, జస్టిస్ జె.చలమేశ్వర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు రూలింగ్ ఇచ్చింది. అదే విధముగా భర్త నుంచి విడిపోయిన భార్యకు భర్త ఇంట్లో ఉండే హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అదే విధముగా భార్యకు దీని కింద రక్షణ లభిస్తుంది. ఈ మేరకు డీల్లి హైకోర్టు వాదన సబబే అని పేర్కోంది.

అదే విధముగా భార్యకు తన నివాసంలోని గణనీయ భాగాన్ని కేటాయించల్సిన బాధ్యత భర్తపై ఉంటుందని వివరించింది. వి.డి. భానోత్ భార్య సవితా 2006 నవంబర్ 29న గృహహింస నిరోధక చట్టంలోని సెక్షన్ 12 కింద మేజిస్ట్రేట్ ఎదుట ఒక పిటీషన్ దాఖాలు చేశారు. దీంతో భావో త్ నివాసంలోని మొద టి అంతస్తులో ఉండేందుకు వీలు కల్పిం చాలని మేజిస్ట్రేట్ అదేశించారు. దాని ఆధారముగానైనా సరే పెండింగ్‌లో వున్న డి.వి.సి అనగా గృాఎహహింస నిరోధక చట్టం గల కేసులో తాత్కాలికమైన పీటిషన్స్ మూడు. ఒకటి ఖ్ఘటజీర్ఝు ఎజ్జీఝచ్ఛి. రెండవది పోలీసు రక్షణ. మూడవది మీ యొక్క అత్తమామల ఆస్తి అనగా ఇంట్లో ఉండటానికి వసతి అని మూడు పిటిషన్స్ వేసి న్యాయస్ధానమునకు నమ్మదగు విధముగా చెప్పి కొర్టు ద్వారా ఆర్డర్స్ తీసుకొని వెళ్ళగలరు. అలాంటి అర్డర్స్ లేకుండా చట్ట విరుద్దమైన పనులు చేయరాదు. కావున మీరు నేను చెప్పినట్టు 3 పిటిషన్స్ ద్వారా అర్డర్స్ తీసుకొని నచో మీ భర్త ఎక్కడ వున్నా, తప్పక న్యాయము జరుగును. అదేవిధముగా మీ భర్త రెండవ పెళ్ళి చేసుకొనినట్లు అధారాలు ఉంటే మాత్రమే కేసు పెట్టగలరు. అధారాలు లేకుండా కేసు పెట్టవద్దు.

ప్ర: 2006లో ఒక వ్యక్తి తో వివాహేతర సంబంధం ద్వారా ఒక బాబుకు తల్లినయినాను. అతను నన్ను పెండ్లి చేసుకుం టానని చెప్పి మోసం చేసినాడు. అతనికి అంతకు ముందు హైదరాబాద్‌లోని ఒక అమ్మాయితో పెద్దల సమక్షములో పెండ్లి అయినట్లు, అతనికి ముగ్గురు కొడుకులు కూడా ఉన్నారని తెలసినది. నేను మోసపోయానని గమనించిన వెంటనే... మా దగ్గరలోని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినాను. కానీ, ప్రయోజనం లేకపోయినది. దీనికి కారణం అతనికి డబ్బు, రాజకీయం అండగా ఉన్నాయి. ప్రస్తుతం నా పిల్లవాన్ని పోషించడం చాలా కష్టంగా ఉన్నది. ఇక్కడ పెద్దలు కూడా నాకు ఎలాంటి న్యాయం చేయడం లేదు, అదేమి అనగా నీవు వివాహేతర సంబంధం ద్వారా పిల్లవాన్ని కనడం నేరం. అతనికి ముందుగా పెళ్ళి అయి నట్లు విచారణ చేయకుండా ఎలా ఈ పని చేసినావు అని నన్నే తిట్టుచున్నారు. దీనికి న్యాయ పరిష్కారం చెప్పగలరు.

– రేవతి, నల్లగొండ జిల్లా

జ: ఇలా చాలామంది మోసపోవడం తరువాత బాధపడడం, అనేక రకములుగా జరుగుచున్నవి. దీనికి కారణం అమ్మాయి తొందరప డటం, అదే విధంగా ఇలా మోసగాళ్ళకు బుద్ధి చెప్పలేకపోవడం. అలాగే మన చట్టాలు మన కు సహకరించకపోవడం. ఇలా అనేక రకములుగా అడవాళ్ళు మోసపోవడం జరుగుచున్న ది. అయిన మీరు అధైర్యపడకుండా ధైర్యంగా మీదగ్గరలోని జిల్లా శిశు సంక్షేమ శాఖ ఏజెన్సీ ద్వారాగాని లేక నేరుగా మీ దగ్గరలో కోర్టులో ని ఉచిత న్యాయసేవా కేంద్రములో గాని సంప్రదించి మోసపూరితమైన కేసు (క్రిమినల్) పెట్టుచూ సెక్షన్ 125 క్రిమినల్ ప్రొసీడింగ్ రూల్స్‌లోని సబ్‌సెక్షన్ (బి) క్రింద వివాహమై నా, కాకున్నా... స్వయం పోషణ చేసుకోలేని, మైన రుగా ఉన్న తన సక్రమ లేక అక్రమ బిడ్డకు, అక్రమ సంబంధ మైన... అనగా తల్లికి బిడ్డకు నెల పోషణ, రక్షణ, నివాసం కోసం భరణ పోషణ అనగా నెలసరి రేటు చొప్పున మెజి స్ట్రేటు ఉత్తరువు నీయవచ్చు.

క్రైం స్టోరీ

అనుమానం ఖరీదు నిండు ప్రాణం

అనుమానం పెనుభూత మైంది. పచ్చని సంసారంలో నిప్పులు పోసింది. చిలకా గోరింకల్లా సాగుతున్న సంసారంలో భార్యపై అనుమానం పెంచుకున్న భర్త, చీటికి మాటికి వేధిస్తుండడం భరించలేక పోయింది. కాని చిన్నపాటి సమస్యకు జీవితం నాశనం చేసుకోవడం ఇష్టం లేని భార్య, భర్తను భెదిరించి దారికి తెచ్చుకోవాలను కుంది. ఆ ఆలోచనే ఆమె ప్రాణాలు తీసింది. అదెలాగో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే మరి.

ఆ దంపతులిద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అదీ కూడా రైలులో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి చివరకు పెళ్లిపీటలపై కూర్చొన్నారు.కానీ అనుమానం పెనుభూతమైంది. ప్రాణానికి ప్రాణంగా ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తే తనను అనుమానించడంతో ఆ మహిళ తట్టుకోలేక పోయింది. దీంతో భర్తను బెదిరించే నిమిత్తం శరీరంపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. కానీ, పాషాణ హృదయుడైన భర్త.. ఏకంగా అగ్గివుల్ల గీసి నిప్పంటించాడు. గుంటూరు జిల్లా తుళ్లూరులో ఘటన చోటుచేసుకుంది.

ఒంగోలు జిల్లా ఊవూరుపాలెం దగ్గర గల తోటవారిపాలెంకు చెందిన బీఎస్సీ నర్సింగ్ చదువుతున్న బాపట్ల ప్రశాంతి కుమారికి బేల్దార్ పని చేసే సింగరాయకొండకు చెందిన బాపట్ల అశోక్ కుమార్‌కు రైలులో పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారి నాలుగేళ్ల కిందట వివాహం చేసుకున్నారు. వీరిద్దరు ఉపాధి నిమిత్తం రాజధాని ప్రాంతం తుళ్ళూరుకు రెండేళ్ల క్రితం వచ్చారు. వెంకటపాలెంలో కాపురం ఉంటూ అశోక్‌బాబు బేల్దారి పనులకు వెళుతుండగా ప్రశాంతి ఇంటి వద్దే ఉంటోంది. వీరికి రెండున్నర ఏళ్ల కుమారుడు ఉన్నాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన భర్తకు భార్యపై అనుమానం కలిగింది. ఇది తెలిసిన ప్రశాంతి నన్నే అనుమానిస్తావా? అంటూ శరీరంపై కిరోసిన్ పోసుకుంది. అప్పటికే భార్యపై ఆగ్రహంతో ఉన్న భర్త.. అగ్గివుల్ల గీసి ఆమెపై వేశాడు. దీంతో శరీరమంతా మంటలు వ్యాపించడంతో ఆమె బాగా కాలిపోయింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తన భర్తే అగ్గివుల్ల గీసి నిప్పంటించాడని పేర్కొంది. శరీరం మూడొంతులు కాలిపోవటంతో చికిత్స పొందుతూ విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో ఆమె మృతి చెందింది. హత్య కేసుగా నమోదు చేసి తుళ్లూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తూన్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్

ఇద్దరికీ అదొక్కటే పోలిక



తనను కత్రినాతో పోల్చడంతో మీడియాపై మండి పడింది బాలీవుడ్ భామ జాక్వెలీన్ ఫెర్నండెజ్. ఇంతకీ ఏం పోలిక అంటారా? కత్రినా ఇంగ్లాండ్ నుంచి వచ్చి బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్ అయిన విషయం తెలిసిందే. అదే విధంగా శ్రీలంక నుంచి వచ్చిన జాక్వెలీన్ కూడా వేరే దేశస్థురాలు కాబట్టి బాలీవుడ్‌లో అగ్ర నాయిక అవుతుందని మీడియాలో వార్తలు వచ్చాయి. అలాగే వీరు ఇద్దరు కూడా సల్మాన్ లాబీలతోనే అవకాశాలు దక్కించుకున్నారని, అయితే ప్రస్తుతం కత్రినా అవకాశాలు జాక్వెలీన్‌కే వస్తున్నాయని మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై స్పందించిన జాక్వెలీన్ మా ఇద్దరి మనస్తత్వాలు వేరుగా ఉంటాయి, కాబట్టి మీ ఆలోచనలు కూడా వేరుగానే ఉండాలి. నేను ఇక్కడికి వచ్చిన కొత్తలో కత్రినాను స్ఫూర్తిగా తీసుకునేదాన్ని. కత్రినా చేయగలిగినప్పుడు నేనూ నిరూపించుకోనా అనే నమ్మకం ఉండేది. ఇండియాకు చెందని నటీనటులకు ఎప్పటికీ కత్రినా స్ఫూర్తిగా నిలుస్తుంది అని మీడియా వారికి సమాధానం ఇచ్చింది.



బజరంగీ భాయిజాన్ దర్శకుడు కబీర్‌ఖాన్ తన బెస్ట్ ఫ్రెండ్ అని ప్రకటించింది బాలీవుడ్ బార్బీడాల్ కత్రినాకైఫ్. రీసెంట్‌గా కత్రినా తన 33వ జన్మదినం సందర్భంగా జులై 16న ఫేస్‌బుక్ ఖాతా తెరిచింది. ఈ ఫేస్‌బుక్ ద్వారా కబీర్‌ఖాన్ తన బెస్ట్‌ఫ్రెండ్ అని తెలిపింది. తనను సంపూర్ణంగా అర్థం చేసుకున్న వ్యక్తి కబీర్ అంటూ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసింది. కబీర్ ఖాన్ దర్శకత్వం వహించిన ఏక్తా టైగర్, ఫాంతమ్ సినిమాల్లో కూడా కత్రినా హీరోయిన్‌గా నటించింది. ఆమె ఫాలోయర్లందరూ రణబీర్ కపూర్ పేరు చెప్పనందుకు ఆశ్చర్యపోయారు.

కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌కి ప్రవహించిన అందాల జలపాతం జాక్విలిన్ ఫెర్నాండెజ్. హిమగిరులకు చేరువన ఉన్న ఉత్తరాది వారిని అలరించడానికి ఈ అమ్మడు శ్రీలంక నుంచి వచ్చింది. ప్రస్తుతం బాలీవుడ్‌ని తన అందచందాలతో ఓలలాడిస్తోంది. మనం ఒకటును కుంటే.. వేరొకటి జరుగుతుందని బాలీవుడ్ హీరోయిన్, హాట్ హాట్ సుందరి జాక్విలిన్ ఫెర్నాండెజ్ అంటోంది.



సినిమాల్లో చాలామంది నటీనటులు డాక్టర్, ఇంజనీర్ ఇలా మంచి మంచి చదువులు చదవాలనుకొన్నాం కానీ అనుకోకుండా యాక్టర్స్ అయ్యామని చెబుతుంటారు. అయితే ఫెర్నాండెజ్ మాత్రం జీవితంలో కోరికలతో జ్వలించిపోయే స్థితి రాకుండా.. మనసును అదుపులో పెట్టుకొని నన్‌గా మారి శరీరాన్ని చాలించాలని అనుకొన్నదట. కానీ తన ఆలోచనలు ఒకలా ఉంటే.. దైవం ఆలోచనలు వేరేగా ఉంది... తన అడుగులు రంగుల ప్రపంచం వైపు పడ్డాయని అందుకనే ఇప్పుడు తను హీరోయిన్‌గా కెరీర్ కొనసాగించాల్సి వస్తుందని చెప్పింది. ఈ చిన్నది స్కూల్ డేస్‌లోనే నన్ అవ్వాలనుకొని డిసైడ్ అయ్యిందట. కానీ 2009లో అలాడిన్ సినిమాలో అనుకోకుండా హీరోయిన్‌గా నటించడంతో దశ తిరిగింది.

ఇప్పటివరకూ తన ప్రమేయం లేకుండానే సినీ ప్రయాణం జరిపోయిందని తెలిపింది. ఈ జీవితం చాలా బాగుంది. క్రేజీ పాజెక్టుల్లో అవకాశాలొస్తున్నాయి. జీవితాన్ని ఇలాగే సాగిపోనీయ్ అని జాక్విలిన్ ఫెర్నాండెజ్ చెప్తోంది. నన్‌గా తన జీవితం సాగిపోతుందని అనుకున్నానని అయితే రంగుల ప్రపంచానికి తన జీవితానికి సంబంధం ఉంటుందని తాను అనుకోవట్లేదని చెప్పింది.

కోరి అడిగితే కోతి అయినా కొండెక్కి కూర్చుంటుంది. అలాంటిది ఓ రేంజ్ హీరోయిన్ అయితే..ఇప్పుడు అదే జరిగింది. అసలే రూపాయి రూపాయి ఆచి తూచి ఖర్చు చేస్తూ, చిరంజీవి 150వ సినిమా నిర్మాణం సాగిస్తున్నారు. కానీ ఇప్పటికీ హీరోయిన్ సెట్ కాలేదు. బాలీవుడ్ హీరోయిన్లలో ఒకరైన జాక్విలిన్ ఫెర్నాండెజ్‌ను చిరు ఎంచుకున్నారని ఆ మధ్య వార్తలొచ్చాయి...సరే, వెంటనే ఆమెను కాంట్రాక్టు చేస్తే ఓకే అన్నదట. కానీ అక్కడితో అయిపోలేదు సంబరం. పారితోషికం జస్ట్ అయిదు కోట్లు అడిగిందట. చిరు సినిమా ఇది..అందునా 150 వ సినిమా అని కూడా చెప్పారని..' అయితే నాకేంటీ' అనే టైపులో అయిదుకోట్లు ఫిక్స్ అనే ఆన్సర్ వచ్చిందని వినికిడి. దీంతో చిరు మళ్లీ పట్టువదలని విక్రమార్కుడు భేతాళుడ్ని భుజాన వేసుకుని బయల్దేరినట్లు హీరోయిన్ వేట మళ్లీ మొదలు పెట్టారని వినికిడి.

ఇప్పటి వరకు సూపర్‌మేన్‌ను చూశాం. ఇక నుంచి సూపర్ ఉమెన్‌ను చూడబోతున్నాం. సూపర్ హీరో నేపథ్యం ఉన్న కథతో టైగర్ ష్రాఫ్ హీరోగా రూపొందుతోన్న 'ఏ ఫ్లయింగ్ జాట్' చిత్రంలో కథానాయికగా జాక్విలిన్ ఫెర్నాండేజ్ చేయనుంది. ఇందులో ఈమె సూపర్ ఉమెన్‌గా కనిపించబోతుంది. ఈ యాక్షన్ ఓరియెంటెడ్ చిత్రానికి రేమో డిసౌజ దర్శకత్వం వహిస్తున్నారు. సూపర్ ఉమెన్ లాంటి పాత్ర చేయడం అంటే తనకు చాలా ఇష్టమని ముందుగానే దర్శకుడు రెమోకు వివరించానని జాక్విలిన్ చెప్పింది. ఈ చిత్రంలో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉందని, అదీ సూపర్ ఉమెన్‌గా తనను చూపిస్తున్నందుకు డైరెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పేర్కొంది. ఈ సినిమా విడుదల కోసం తాను ఆతృతగా ఎదురు చూస్తున్నట్టు తెలిపింది. ఈ సంవత్సరంలో టైగర్ ష్రాఫ్ చేసే మూడో చిత్రమి 'ఏ ఫ్లయింగ్ జాట్'. ఈ చిత్రం ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది.



కత్రినా కైఫ్:

డాన్సుల్లో చితక్కొట్టేయగల దని 'చికినీ చమేలీ..' 'మై నేమ్ ఈజ్ షీలా..' పాటలతో నిరూపించింది కత్రినాకైఫ్.. ఈమెకి డాన్సుల్లో ఇంత టాలెంట్ వుందా.? అని బాలీవుడ్‌తోపాటు, టాలీవుడ్ కూడా ఆశ్చర్యపోయింది. ఎప్పటికప్పుడు తనదైన డాన్సులతో అందర్నీ విస్మయానికి గురి చేస్తున్న కత్రినా కైఫ్, తాజాగా 'కాలా చెష్మా..' అంటూ ఇరగ దీసేసింది. బాలీవుడ్‌లో కత్రినా నటిస్తోన్న తాజా చిత్రం 'బార్ బార్ దేఖో'. ఈ చిత్రం కోసం హీరో సిద్దార్థ మల్హోత్రాతో కలిసి 'కాలా ఛష్మా' పాటకి స్టైలిష్‌గా స్టెప్పులతో అదరగొట్టేసింది. సోషల్ మీడియాలో ఇప్పుడు ఈ వీడియో సాంగ్ వైరల్ అయిపోయింది. ఇంటర్నెట్‌లో విడుదలైన కాస్సేపటికే రికార్డుల మీద రికార్డులు సృష్టించేయడం విశేషం.

సెప్టెంబర్ 9న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రానికి దర్శకుడు నిత్యా మెహ్రా. సినిమాలో కత్రినా, సిద్దార్థ మల్హోత్రా మధ్య ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ గురించి బాలీవుడ్‌లో గుసగుసలు గుప్పుమంటున్నాయి. రణ్‌బీర్‌కపూర్‌తో పీకల్లోతు ప్రేమాయణం నడిపిన కత్రినా, ఈ మధ్య అతనికి కాస్త దూరంగా వుంటోన్న విషయం విదితమే. సిద్దార్థ, కత్రినా మధ్య తాజా ఆన్‌స్క్రీన్ రొమాన్స్.. కత్రినా – రణ్‌బీర్‌ల మధ్య గ్యాప్‌ని మరింత పెంచడం ఖాయమని బాలీవుడ్ సినీ జనం చెవులు కొరుక్కుంటున్నారు.

బజరంగీ భాయిజాన్ దర్శకుడు కబీర్‌ఖాన్ తన బెస్ట్ ఫ్రెండ్ అని ప్రకటించింది బాలీవుడ్ బార్బీడాల్ కత్రినాకైఫ్. రీసెంట్‌గా కత్రినా తన 33వ జన్మదినం సందర్భంగా జులై 16న ఫేస్‌బుక్ ఖాతా తెరిచింది. ఈ ఫేస్‌బుక్ ద్వారా కబీర్‌ఖాన్ తన బెస్ట్‌ఫ్రెండ్ అని తెలిపింది. తనను సంపూర్ణంగా అర్థం చేసుకున్న వ్యక్తి కబీర్ అంటూ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసింది. కబీర్ ఖాన్ దర్శకత్వం వహించిన ఏక్తా టైగర్, ఫాంతమ్ సినిమాల్లో కూడా కత్రినా హీరోయిన్‌గా నటించింది. ఆమె ఫాలోయర్లందరూ రణబీర్ కపూర్ పేరు చెప్పనందుకు ఆశ్చర్యపోయారు.

బోనమెత్తిన తెలంగాణ



బోనాలు అంటే భోజనాలు అని అర్థం. ఆషాడమాసంలో గ్రామ దేవతలను పూజించే సాంప్రదాయం గ్రామీణ ప్రజల్లో కనబడుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలోను మరియు రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలో అతిపెద్ద పండుగ బోనాలు. తెలంగాణా రాష్ట్ర ప్రజలు అతిగొప్పగా ఈ పండుగను జరువుకుంటారు. దీనిని ఆషాఢంజాతర అని కూడా అంటారు.

అమ్మవారి కరుణ కోసం

ఆశాడ మాసంలో వర్షాలు మొదలయ్యే సమయంలో జంటనగరాలలో మాత్రమే కాకుండా తెలంగాణాలోని ఇతర ప్రాంతాలలోను ప్రతి ఆదివారం ఒక్కొక్క ప్రదేశంలో బోనాల జాతర జరుగుతుంది. ఇది అమ్మవారికి ప్రజలు తమ మొక్కును చెల్లించుకునే తరుణం. కాకతీయుల కాలం నుంచే బోనాల వేడుకలు వున్నట్టు తెలుస్తోంది. కాకతి దేవత ఎదుట అన్నాన్ని కుంభంగా పోసి సమర్పించేవారు. అనంతరం గోల్కొండ నవాబుల కాలంలో ఈ ఉత్సవాలు ప్రసిద్ధి చెందాయి. 1869లో జంట నగరాలలో ప్లేగువ్యాధి వ్యాపించినప్పుడు, గ్రామ ప్రజలు దేవ ఆగ్రహానికి గురి అయ్యామని తలచి భయభక్తుతో అమ్మవారిని శాంతిపచేయడానికి ఈ పండుగను ప్రారంభించినట్లు తెలుస్తోంది. గ్రామదేవతలు,,, ఎల్లమ్మ, మైసమ్మ, పోచమ్మ, పెద్దమ్మ, పోలేరమ్మ, అంకామ్మ, మారమ్మ, మహాంకాళి మొదలెన పలుపేర్లతో కొలవబడుతున్నారు. ఆలయాలలో దేవుళ్ళకు మనం సమర్పించే నెవేద్యమే బోనాలు. ఈ ఉత్సవం ముందుగా గోల్కొండలో కొలువై ఉన్న మహంకాళీ దేవాలయంలో ప్రారంభమై, సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి దేవాలయం, హైదరాబాద్ పాతబస్తీలోని షాలిబండలో కొలువై ఉన్న అక్కన-మాదన్న మహంకాళీ దేవాయం, లాల్‌దర్వాజ లోని మహంకాళీ అమ్మవారి దేవాలయం మొదలె పలు ప్రధాన దేవాలయాలలో వరుసగా కనుల పండుగగా జరుగుతుంది. ఏటా జరిగే బోనాల ఉత్సవాలు సమైక్య జీవనానికి ప్రతీకగా నిలుస్తాయి. పూర్వకాలంలో ఈ పండుగ రోజున దుష్టశక్తులను పారద్రోలటానికి ఆలయ ప్రాంగణంలో ఒకపోతును బలి ఇచ్చేవారు. ప్రస్తుతం పోతులకు బదులు కోడి వుంజులను బలి ఇవ్వడం ఆనవాయితీగా మారింది.

మహంకాళీ దేవాలయం గోల్కొండను పాలించిన తానీషా కాలములో అక్కన్న-మాదన్న అనబడే సోదరుల వల్ల కట్టబడింది. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళీ ఆలయం 1815లో కట్టబడింది. బోనాల పండుగ ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో సుమారు పదహారు రోజులు జరుపబడుతుంది. ఇది తెలంగాణా ప్రజల అసలెన తెలుగు పండుగ. జంటనగరాల ప్రజలు మాత్రమే కాకుండా ప్రక్కన ఉన్న తెలంగాణా ప్రాంతాలకు చెందిన లక్షలాదిమంది ఈ ఉత్సవంలో పాల్గొంటారు. వేరు వేరు ప్రాంతాలనుండి వచ్చేవారు రకరకాలెన ఉయ్యాలలను తయారుచేసి తెచ్చి అమ్మవారికి సమర్పిస్తారు. బోనాల పండుగ లో ఘటం, బోనాలు, వేపాకు సమర్పించుట, ఫలహారంబండి, పోతురాజు విన్యాసం, రంగం, బలి, సాగనంపుట అని మొత్తం ఎనిమిది అంశాలు ఉంటాయి. ఈ ఎనిమిది ఘట్టాలతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి..

ఘటోత్సవం

ప్రత్యేకమైన కలశంలో అమ్మవారిని ఆవాహనచేసి, నగరవీధులగుండా ఉరేగింపుగా తీసుకెళతారు.

> అమ్మా బెలైల్లి నాదో.. తల్లీ బెలైల్లి నాదో.. అంటూ బోనాల సందడి గోల్కొండలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఉత్సవ ఊరేగింపుతో చారిత్రక గోల్కొండ కోట వులకించింది. జగదాంబికా అమ్మవారికి బోనం సమర్పించేందుకు భక్తులు కోటకు పోటెత్తారు. కోటకు దారితీసే అన్ని మార్గాల్లో భక్తులు బారులు తీరి జగదాంబికకు మొక్కులు చెల్లించుకున్నారు. నెత్తిన బోనాలతో మహిళలు.. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల వూనకాలు, తొట్టెల ఊరేగింపుతో గోల్కొండ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. విద్యుద్దీపాల కాంతుల్లో కోట దేదీప్యమానంగా వెలుగులీనింది. అమ్మవారి చల్లని చూవు కోసం మహిళలు భక్తి శ్రద్ధలతో కోటలో ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలతో వూజలు చేశారు. భ క్తి గీతాలు, పోతరాజుల నృత్యాలతో గోల్కొండ వులకించింది.



బోనాల ఉత్సవం ప్రారంభించిన మొదటి రోజునుండి పదునాల్గవ రోజుదాకా ప్రతిరోజు ప్రొద్దున, సాయంకాలం అమ్మవారు కలశంలో సూక్ష్మరూపంగా ఆసీనురాలె, నగర, గ్రామ వీధులో ఊరేగి, భక్తుల వూజలను స్వీకరిస్తుంది. ఘటం అంటే కలశం. అమ్మవారి రూపం కలశం మీద గీయబడుతుంది. ఆ ఘటం అమ్మవారిలాగే అలంకరించబడుతుంది. ఆలయ వూజారి శరీరమంతా పసువు వూసుకుని ఘటాన్ని మోసుకెళతాడు.

బోనాలు

శక్తి స్వరూపిణియైన మహంకాళికి భక్తితో సమర్పించే అన్నమే బోనాలు. ఎవరివారు ఏఏ రకంగా వండి నెవేద్యం పెడతామని మొక్కుకున్నారో, ఆవిధంగా వండి సమర్పించి తమ మొక్కులు తీర్చుకోవడం ఆచారంగా వస్తుంది. చక్కెరపొంగలి, బెల్లవు పొంగలి, కట్టెపొంగలి, పసువుఅన్నం, అని పలురకాలుగా బోనం అన్నం వండుతారు. ఆషాఢ జాతరలో పదిహేనవరోజు, స్త్రీలు తమ ఇళ్ళను కడిగి శుభ్రపరచి, తలంటుకుని సాన్నంచేసి, శుభ్రమైన కొత్తబట్టలు ధరించి, వ్రతం ఆచరించి నెవేద్యం తయారు చేస్తారు. చక్కగా అలంకరించిన ఒక పాత్రలో అన్నాన్ని ఉంచి, వేపాకులతో చుట్టూకట్టి, దానిమీద మూతపెట్టి, మూతమీద పవిత్రంగా దీపం వెలిగించి, తలమీద పెట్టుకునివచ్చి అమ్మవారికి భక్తితో బోనం సమర్పించి తమ మ్రొక్కులను తీర్చుకుంటారు. ఆ రోజు ఆడవారు ముఖంనిండా పసువు రాసుకుని తడిబట్టలతో రావడం వురాతన ఆచారం. మహిళలు బోనాలను నెత్తిమీద పెట్టుకుని, భేరీ, తప్పెట, కొమ్ము వాద్యాలు మ్రోగుతుండగా ఊరేగింపుగా రావడాన్ని చూడటానికి రెండుకన్నులు చాలవు. దీనికంటూ ప్రభుత్వం ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను ముందుగానే ప్రణాళికగా అమలు పరుస్తుంది.

వేపాకు సమర్పించుట

వేపాకులను పసువునీటిలో ముంచి అమ్మవారికి సమర్పించే ఆచారం ముఖ్యమైన క్రియగా భావించబడుతుంది. వర్షాకాలం ప్రారంభమయినప్పుడు సోకే కలరా, మశూచివంటి వ్యాధులను తరిమికొట్టే క్రిమినాశినిగా వేపాకు ఉండటం వల్లనూ, అమ్మవారికి ప్రియమైన చెట్టుగా ఉండటం వల్లనూ వేపాకులను అమ్మవారికి సమర్పించి ఆనందిస్తారు స్త్రీలు.

> 1869లో జంట నగరాలలో ప్లేగువ్యాధి వ్యాపించినప్పుడు, గ్రామ ప్రజలు దేవ ఆగ్రహానికి గురి అయ్యామని తలచి భయభక్తుతో అమ్మవారిని శాంతిపచేయడానికి ఈ పండుగను ప్రారంభించినట్లు తెలుస్తోంది. గ్రామదేవతలు,,, ఎల్లమ్మ, మైసమ్మ, పోచమ్మ, పెద్దమ్మ, పోలేరమ్మ, అంకామ్మ, మారమ్మ, మహాంకాళి మొదలెన పలుపేర్లతో కొలవబడుతున్నారు. ఆలయాలలో దేవుళ్ళకు మనం సమర్పించే నెవేద్యమే బోనాలు. ఈ ఉత్సవం ముందుగా గోల్కొండలో కొలువై ఉన్న మహంకాళీ దేవాలయంలో ప్రారంభమై, సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి దేవాలయం, హైదరాబాద్ పాతబస్తీలోని షాలిబండలో కొలువై ఉన్న అక్కన-మాదన్న మహంకాళీ దేవాయం, లాల్‌దర్వాజ లోని మహంకాళీ అమ్మవారి దేవాలయం మొదలె పలు ప్రధాన దేవాలయాలలో వరుసగా కనుల పండుగగా జరుగుతుంది.

ఫలహారం బండి

బోనాలు జరువుకునేరోజు భక్తులు తమ ఇళ్ళల్లోనుండి శుభ్రంగా, నియమనిష్ఠలతో తయారుచేసి తెచ్చిన నెవేద్యాలను బండ్లలోపెట్టి ఆలయానికి ప్రదక్షిణం చేయటాన్నే ఫలహారంబండి అనే ఉత్సవంగా జరువుకుంటారు.

పోతురాజు వీరంగం

అమ్మవారి సోదరుడుగా పోతురాజును భావిస్తారు. బోనాలు పండుగ పదిహేనవరోజు తెలంగాణా ప్రాంతంలోని ప్రతి బస్తీనించీ పోతురాజు అమ్మవారి ఆలయానికి లక్షల సంఖ్యలో వీరధీర విన్యాసాలు ప్రదర్శిస్తూ తరలివస్తారు. వీరు కాళ్ళకి గజ్జలుకట్టి, ఒళ్ళంతా పసువు వూసుకుని, పసువు నీటిలో తడిపిన ఎరువు వస్త్రం ధరించి, కంటికి కాటుక, నుదుటి మీద కుంకుమ బొట్టుతో, నడుముకు వేపాకులు కట్టి, చేతిలో పసువు రంగు కొరడా ఝుళిపించి నాట్యంచేస్తూ ఫలహారం బండికి ముందుగా నడచి వెళ్ళడం బోనాలు పండుగలో విశేష ఆకర్శణ.

> శక్తి స్వరూపిణియైన మహంకాళికి భక్తితో సమర్పించే అన్నమే బోనాలు. ఎవరివారు ఏఏ రకంగా వండి నెవేద్యం పెడతామని మ్రొక్కుకున్నారో, ఆవిధంగా వండి సమర్పించి తమ మొక్కులు తీర్చుకోవడం ఆచారంగా వస్తుంది. చక్కెరపొంగలి, బెల్లవు పొంగలి, కట్టెపొంగలి, పసువుఅన్నం, అని పలురకాలుగా బోనం అన్నం వండుతారు. ఆషాఢ జాతరలో పదిహేనవరోజు, స్త్రీలు తమ ఇళ్ళను కడిగి శుభ్రపరచి, తలంటుకుని సాన్నంచేసి, శుభ్రమైన కొత్తబట్టలు ధరించి, వ్రతం ఆచరించి నెవేద్యం తయారు చేస్తారు. చక్కగా అలంకరించిన ఒక పాత్రలో అన్నాన్ని ఉంచి, వేపాకులతో చుట్టూకట్టి, దానిమీద మూతపెట్టి, మూతమీద పవిత్రంగా దీపం వెలిగించి, తలమీద పెట్టుకునివచ్చి అమ్మవారికి భక్తితో బోనం సమర్పించి తమ మ్రొక్కులను తీర్చుకుంటారు.

రంగం..భవిష్యవాణి..

ఇది చివరి రోజున జరిగే ముఖ్యఘట్టం. బోనాలు నెవేద్యం ఆదివారం జరుగుతుంది. మరుసటిరోజు సోమవారం తెల్లవారుఝామున అమ్మవారి సన్నిధికి ఎదురుగా ముఖమంటపంలో ఉన్న మాతంగీశ్వరి ఆలయంలో అమ్మవారికి ఎదురుగా వివాహంకాని ఒక స్త్రీ వచ్చి ఒకమట్టి కుండ మీద నిలబడి భవిష్యవాణి చెబుతుంది. దీనినే రంగం అంటారు. దేశ రాజకీయం, వ్యవసాయం, వ్యాధులు, ప్రకృాఎతి వైపరీత్యాలు అన్నిటినీ ఆ రోజు అమ్మవారు ఆ స్త్రీల ద్వారా తెలువుతుంది. రంగంపలికే ఆ స్త్రీ, ఒక కత్తికి మాంగ్యం కట్టి, తన జీవితాంతం వివాహం చేసుకోకుండానే ఉండటం ఆనవాయితీ.

బలి

రంగం ముగిశాక సోమవారం పోతురాజులు ప్రొద్దున తొమ్మిది గంటల ప్రాంతంలో వీర తాండవం చేస్తూ మైమరచి భక్తి పారవశ్యంతో ఆలయ ప్రదక్షిణం చేస్తారు. అమ్మవారి సన్నిధికి ఎదురుగా వారు ఆడే నృత్యం మనను భక్తిపారవశ్యంలో ముంచుతుంది. ఆ సందర్భంలో సొరకాయ, ఎర్ర గుమ్మడికాయ వంటి కూరగాయల్ని పగుల గొట్టి అమ్మవారికి బలి ఇస్తారు. ఇది వరకు ఎద్దు, మేక, కోళ్లను బలిఇచ్చే వారట. ఇప్పుడు జంతు బలి నిషేధం కాబట్టి కూరగాయలను పగులగొట్టి పండుగను పూర్తిచేస్తున్నారు.

సాగనంపుట

బలిఇచ్చే కార్యక్రమం పూర్తిఅయ్యాక, సోమవారం ప్రొద్దున పదిగంటల సమయంలో అమ్మవారి చిత్రపటాన్ని విశేషంగా అలంకరించి కలశాలతోపాటు ఏనుగుమీద ఎక్కించి, మంగళ వాద్యాల ధ్వనులమధ్య వీధులలో ఊరేగింపుగా తీసుకెళ్ళి భక్తులు అమ్మవారిని సాగనంపుతారు. చివరిగా ఘటాన్ని నయాపూల్ ప్రాంతంలో ప్రవహించే మూసీన దిలో నిమజ్జనం చేసి, పండుగను పూర్తి చేస్తారు.

అమ్మా బెలైల్లి నాదో



అమ్మా బెలైల్లి నాదో.. తల్లీ బెలైల్లి నాదో.. అంటూ బోనాల సందడి గోల్కొండలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఉత్సవ ఊరేగింపుతో చారిత్రక గోల్కొండ కోట వులకించింది. జగదాంబికా అమ్మవారికి బోనం సమర్పించేందుకు భక్తులు కోటకు పోటెత్తారు. కోటకు దారితీసే అన్ని మార్గాల్లో భక్తులు బారులు తీరి జగదాంబికకు మొక్కులు చెల్లించుకున్నారు. నెత్తిన బోనాలతో మహిళలు.. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల వూనకాలు, తొట్టెల ఊరేగింపుతో గోల్కొండ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. విద్యుద్దీపాల కాంతుల్లో కోట దేదీప్యమానంగా వెలుగులీనింది. అమ్మవారి చల్లని చూవు కోసం మహిళలు భక్తి శ్రద్ధలతో కోటలో ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలతో వూజలు చేశారు. భ క్తి గీతాలు, పోతరాజుల నృత్యాలతో గోల్కొండ వులకించింది.

ఆధ్యాత్మిక ఝురి..భక్తజన సిరి..

ఆద్యాత్మిక ఝురులు, భక్త జన సిరులు ఉప్పొంగే తెలంగాణ సంప్రదాయ ఉత్సవం బోనాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. నెత్తిన బోనాలతో మహిళలు.. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల వూనకాలు, తొట్టెల ఊరేగింపుతో తెలంగాణ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రామ దేవతల ఆలయాలు విద్యుద్దీపాల కాంతుల్లో దీప్యమానంగా వెలుగులీనుతున్నాయి. గ్రామ దేవతల కరుణం కోసం పల్లెలు బోనమెత్తుతున్నాయి. ఆది, గురువారాల్లో గ్రామ దేవతలకు బోనమెత్తుతున్నారు. ఎక్కడ చూసినా పోతురాజులు కోలాహలం కనిపిస్తోంది. పత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. లష్కర్ బోనాలుగా పేరుగాంచిన సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉజ్జయిని మహాకాళి టెంపుల్‌ను 1,813 లో భారత సెన్యంలో బరువెన సురితి అప్పయ్య చేత నిర్మించబడినదని ప్రజలు నమ్ముతారు. కలరా వ్యాపించి వేలాది మంది మరణించిన ఉజ్జయినీ పట్టణానికి ఆయన విధినిర్వహణ కోసం వెళ్లారు. ఒక మిషన్‌లో ఉన్నారు. అతను ఉజ్జయినీలోని మహాంకాళి దేవాలయాన్ని సందర్శించాడని చెవుతారు. ఈసందర్భంగా తమ ప్లాటూన్ లోని సైన్యం సురక్షితంగా ఉంటే సికిందరాబాదులోని ఉజ్జయినీ మాత విగ్రహాన్ని ప్రతిష్టిస్తానని మొక్కుకున్నాడట. ఉజ్జయినీ మాత తన కోర్కె మన్నించడంతో సికింద్రాబాద్‌లో అప్పయ్య ఉజ్జయిని మహంకాళి ఆలయాన్ని నిర్మించినట్లు స్థానికులు చెవుతారు. భాగ్యనగరంలో లష్కర్ బోనాలకు ఎంతో ప్రాముఖ్యత, విషిష్టత ఉంది. దీంతో లక్షలాదిగా తరలి వచ్చే సికింద్రాబాద్ బోనాల నిర్వహణను అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.









అలుపెరుగని రక్తదాత

రక్తం... పేరు వినగానే కొందరి భయం. రక్తం చూస్తేనే మరికొందరికి వణుకు. మరీ రక్త దానం చేయమంటే కొంద మంది మాకు రక్తం లేదంటారు. కొందరికి రక్త దానం చేయాలన్నా ఎన్నో భయాలు, అపనమ్మకాలు. రక్తం ఇస్తే, మళ్లీ వస్తుందా? అస్సలు రక్తం ఇవ్వడం ఏంటీ అనే వ్యక్తులు కూడా కూడా ఉంటారు. రక్తం ఇవ్వమంటే మనలో చాలా మంది ఆమడ దూరం పరుగెత్తే మనుషులు కూడా ఉన్నారు. అయితే మరికొందరికి రక్త దానం చేయలనే ఆసక్తి చేయాలన్నా ఎలా చేయాలో.. ఎక్కడ చేయాలో తెలియక మిన్నకుండిపోతారు. ఇంకొందరు తీరిక లేక ఇవ్వలేక పోతుంటారు. పోనీ చేసిన వారు ఎన్నిసార్లు చేసి ఉంటారు. ఒకటి, రెండు లేదా మూడు ఇంకా చెప్పాలంటే ఓ పదిసార్లు కావొచ్చు. కానీ కొందరు నిరంతరం రక్తదానం చేస్తూ సామాజిక సేవకే అంకితమవుతారు. ఎప్పుడు ఎవరు రక్తం అవసరం ఉందని సంప్రదించినా కాదనరు. అలాంటి వారిలో ఒకరు నెల్లూరు చెందిన సిహెచ్ అజయ్‌బాబు. అంతేకాదు రక్తం అవసరమైన వారి వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోరు అంటే అతిశయోక్తి కాదు. ఇప్పటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా 62 సార్లు రక్తదానం చేసిన రక్తదాతగా రికార్డు సృష్టించారు. ఎందరో ప్రాణాలు కాపాడిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అరుదైన రక్త దాన సేవకు ఫలితంగా ఆయనకు గవర్నర్ పురస్కారం లభించింది. ఈ వారం స్ఫూర్తి ప్రదాతగా ఆయన వివరాలు తెలుసుకుందాం...

ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా 62 సార్లు రక్తదానం చేసి గవర్నర్ పురస్కారానికి ఎంపికయ్యారు.

నెల్లూరు జిల్లాలో జన్మించిన అజయ్‌బాబు వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. విద్యార్థులకు పాఠాలతో పాటు సమాజ శ్రేయస్సుకు పరితపించారు. రెడ్‌క్రాస్ సభ్యులు తిక్కవరపు సుకుమార్‌రెడ్డి స్ఫూర్తితో రెడ్‌క్రాస్‌లో చేరి వేలాది మంది రక్తదానం చేసేలా చైతన్యం కల్పించి ప్రోత్సహించారు. తాను ఉపాధ్యాయుడిగా పని చేసిన చోట పేద విద్యార్థులకు సాయం అందిస్తూ మంచి మాస్టారుగా గ్రామస్థుల అభిమానాన్ని చూరగొన్నారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పలు సార్లు అవార్డులతో సత్కరించింది.

ఆత్మకూరు మండలం చిరమన గ్రామానికి చెందిన సీహెచ్ అజయ్‌బాబు సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. కాలేజీలో చదివే రోజుల్లోనే సేవ కార్యక్రమాల్లో పాలు పంచుకునేవారు. తిక్కవరపు సుకుమార్‌రెడ్డిన ఆదర్శంగా తీసుకుని 1992లో జూనియర్ రెడ్‌క్రాస్ చేరారు. అప్పటి నుంచి రక్తదానంపై ప్రజలకు అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నారు. 1996లో ఉపాధ్యాయుడిగా ప్రభుత్వోద్యోగం లభించింది.

ఉపాధ్యాయుడిగా పనిచేసిన ప్రతి చోట అంకిత భావంతో రాణించారు. అనతి కాలంలోనే రెడ్‌క్రాస్‌లో మంచి పేరు సంపాదించుకున్నారు. 1999- 2000లో జూనియర్ రెడ్‌క్రాస్ ఇన్‌ఛార్జీ కన్వీనర్‌గా పనిచేశారు. ఆయన పనితీరును గుర్తించి రెడ్‌క్రాస్‌లో బెస్ట్ కౌన్సిలర్‌గా 2002లో ఎంపికయ్యారు. ఈ అవార్డును అప్పటి గవర్నర్ రంగరాజన్ అందజేశారు. 2005లో జూనియర్ రెడ్‌క్రాస్ బెస్ట్ కన్వీనర్‌గా ఎంపికై గవర్నర్ సుశీల్ కుమార్ షిండే చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. 2007-08 రెడ్‌క్రాస్ సమన్వయకర్తగా ఎంపికయ్యారు. ఈ అవార్డును కేంద్ర, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సుజాత రావు అందజేశారు. ప్రస్తుతం మనుబోలు మండలంలోని వడ్లపూడి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.

2000 నుంచి రెగ్యులర్ కన్వీనర్‌గా పాఠశాల కేంద్రంగా పనిచేస్తున్నారు. 1999 నుంచి ఇప్పటి వరకు జూనియర్ రెడ్ క్రాస్ తరఫున ఉత్తమ కౌన్సిలర్‌గా 8 సార్లు పురస్కారాలను అందుకున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ద్వారా పది పురస్కారాలను అందుకున్నారు. కౌన్సిలర్‌గా పిల్లలకు రక్త దాన శిక్షణ ఇవ్వడం, శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనడం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

రాష్ట్రంలోనే వినూత్న కాన్సెప్ట్ : పాఠశాలల్లో టీచర్లు రక్త దానం చేసేలా ప్రోత్సహించారు. పిల్లలకు బ్లడ్ గ్రూపింగ్ చేశారు. బ్లడ్ గ్రూపింగ్ అనగా పిల్లల రక్త పరీక్ష చేసి, వారి గ్రూప్‌ను నిర్ధారించి, పిల్లలకు చెప్పడం. పాఠశాలలోనే పిల్లల ముందు ఉపాధ్యాయులు రక్తం ఇచ్చేలా అజయ్‌బాబు చేశారు. మరుసటి ఉపాధ్యాయుడు బడి మామూలుగానే రావడం చూసిన పిల్లలకు రక్తదానం పట్ల ఉన్న బెరుకు, ఆందోళన తొలగిపోయేవి. ఫలితంగా వారికి కూడా రక్త దానం పట్ల ఆసక్తి కలిగేది. ఈ విధంగా రక్త దానం చేసిన ఉపాధ్యాయులను చూసి, స్ఫూర్తి పొందిన 10 తరగతి పిల్లలు వారు 18 ఏళ్లు నిండిన తర్వాత రక్త దానం చేయడం ప్రారంభించేవారు. ఈరకమైన కాన్సెప్ట్‌ను అజయ్‌బాబే నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ తరఫున ఆంధ్రప్రదేశ్‌లో ప్రథమంగా ప్రారంభించారు. నేటికి విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

పాతికేళ్ల పాటు రక్తదానం చేస్తున్న అజయ్‌బాబుకు రాష్ట్ర స్థాయిలో తాజాగా గవర్నర్ పురస్కారం మొదటిసారిగా లభించింది. ప్రపంచ రక్తదానం దినోత్సవం సందర్భంగా జూన్ 16న రాష్ట్ర రెడ్‌క్రాస్ తరఫున ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఇ.ఎల్.ఎన్. నరసింహన్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు.

పేద విద్యార్థులకు అండగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల కోసం అజయ్‌బాబు విశేషంగా కృషి చేస్తున్నారు. తాను పని చేసే పాఠశాలోనే కాకుండా ఇతర పాఠశాలల్లో పేదవిద్యార్థులకు రెడ్‌క్రాస్ ద్వారా సాయం అందిస్తున్నారు. మనుబోలు, పొదలకూరు, వెంకటాచలం తదితర మండలాల్లోని పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు దుస్తులు, నోటు పుస్తకాలు, భోజన పళ్లేలు పంపిణీ చేస్తున్నారు.

రక్తదాన సేవతో పాటు అజయ్‌బాబు పలు ఇతర సామాజిక సేవలను కూడా సమాజానికి అందిస్తున్నారు. నేత్రదానం, మరణించిన వారి దేహాలను మెడికల్ కాలేజీకి అం దించడం తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.

వ్యక్తిగత సమాచారం

పేరు : సీహెచ్ అజయ్‌బాబు
పుట్టిన తేదీ : 1966 ఆగస్టు 21
ఉద్యోగం : మనుబోలు మండలంలోని వడ్లపూడి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు
వివాహం : 1997 ఫిబ్రవరి 16
మొదటి రక్త దానం : 1987 మార్చి 10
తాజా రక్త దానం : 2015 జూన్ 13
భార్య : సరితరాణి (బ్లడ్‌గ్రూప్ ఓ పాజిటివ్). ఈమె నాలుగుసార్లు రక్తదానం చేశారు.
తండ్రి పేరు : సీహెచ్ నారాయణ (బీ పాజిటివ్), మూడు సార్లు రక్తదానం చేశారు.
తల్లి పేరు : సీహెచ్ శ్రీ దేవమ్మ
మొదటి మేనమామ : శివప్రసాద్ - 3 సార్లు రక్తదానం
రెండవ మేనమామ : మురళీకృష్ణ- 12 సార్లు రక్తదానం

రక్తం ప్రయోజనాలు గుండెకు ఆరోగ్యం : గుండె కండరాల పనితీరు మెరుగవుతుంది. రక్తంలో ఇనుము పరిమాణం పెరుగుతుంది. తరచుగా రక్త దానం చేయడం వల్ల పురుషుల్లో ఇనుం పరిమాణం తగ్గుతుంది. దీనివల్ల గుండె పోటు వచ్చే అవకాశాలు 88 శాతం తగ్గిపోతాయి. తీవ్రమైన స్ట్రోక్ వచ్చే అవకాశాలు 33 శాతం తగ్గిపోతాయి.







నూతన రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది : ఎప్పుడైతే రక్తం తగ్గుతుందో, దాత రక్తం పోయిన రక్తాన్ని సవంకవార్చ కుంటుంది. రక్తం ఇచ్చిన 48 గంటల్లోగా ఎముక మజ్జ నూతన కణాలను ఉత్పత్తి చేస్తుంది. రక్త దానం సందర్భంగా దాత కోల్పోయిన ఎర్ర రక్త కణాలు నెల రెండు నెలల్లో తిరిగి జనిస్తాయి. కనుక రక్త దానం చేయడం వల్ల నూతన రక్త కణాల ఉత్పత్తికి దోహదపడుతుంది. దీనివల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. బయట పనులను మరింత సమర్థవంతంగా చేయవచ్చు.

ఫిట్‌నెస్ : రక్తదానాన్ని తరచుగా ఇవ్వడం వల్ల ఫిట్‌నెస్ మెరుగవుతుంది. ఒక పింట్ (450 మి.లీ) రక్తం ఇవ్వడం వల్ల దాత శరీరంలో 650 కెలరీల శక్తి ఖర్చవుతుంది.

వృద్ధుల ఆరోగ్యం మెరుగువుతుంది : మంచి ఆరోగ్యకరంగా ఉన్న వృద్ధులు తరచుగా రక్తం ఇవ్వడం వల్ల వారి శక్తి పునర్‌జీవితమవుతుంది.

కాన్సర్ ముప్పు తగ్గిస్తుంది : రక్త దానంతో క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. మిల్లర్-కీస్టోన్ బ్లడ్ సెంటర్ అధ్యయ నం ప్రకారం తరచుగా దానం చేయడం వల్ల కాలేయం, ఊపిరితిత్తులు, ఉదరం, గొంతు తదితర అవయవాలను వచ్చే



క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది.

ఉచిత ఆరోగ్య పరీక్షలు : పై ప్రయోజనాలతో పాటు, రక్త దాతకు మిని బ్లడ్ టెస్ట్, రక్త పోటు లాంటి ఇతర కొన్ని ముఖ్య పరీక్షలు నిర్వహిస్తారు. వీటిల్లో ఏవైన పాజిటివ్ రిజల్ట్స్ వచ్చినట్లయితే, దాతకు వెంటనే తెలియపరుస్తారు.

పునర్‌జన్మ : రక్తదానం చేయడంతో ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చు. ప్రమాదంలో ఉన్న వారికి పునర్‌జన్మ ఇచ్చినట్లవుతుంది. రక్తదానం చేయడంతో రోగిపై ఎంతో సానుకూల ప్రభావం చూపుతుంది. అంతే కాకుండా, వారి కుటుంబసభ్యులపై కూడా దీని ప్రభావం ఉంటుంది. అంతి మంగా మొత్తం సమాజం ప్రయోజనం పొందుతుంది.

రక్తదాన చరిత్ర : 1665లో మొదటిసారిగా రెండు శునకాల మధ్య రిచర్డ్ లోయర్ రక్త మార్పిడి నిర్వహించారు. ఇది నమోదైన మొదటి రక్తదాన సమాచారం. సైన్స్‌లో ఎంతో పురోగతి సాధించినప్పటికీ, మానవ రక్తానికి ఇంత వరకు ప్రత్యామ్నాయం రాలేదు. సురక్షితమైన రక్తం అవసరం నా నాటికీ పెరుగుతూనే ఉంది. రక్త మార్పిడి సేవలకు నిరం తర స్వచ్ఛంద రక్త దానాలు చాలా కీలకంగా మారాయి.

ఎవరు రక్త దానం చేయవచ్చు? : దాత వయస్సు 18-55 ఏళ్ల మధ్య ఉండాలి. కనీసం బరువు 50 కేజీలు ఉండాలి. పల్స్‌రేటు, శరీర ఉష్ణోగ్రత, రక్తపోటు సాధారణంగా ఉండాలి. స్త్రీ, పురుషులు ఇద్దరూ దానం చేయవచ్చు. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో రక్త దానం చేయకూడదు. మూర్ఛ, మానసిక సమస్యలు, రక్తస్రావం తీవ్రంగా సంభవించడం, తీవ్రమైన ఆస్త్మా, గుండె సమస్యలు తదితర సమస్యలు ఉన్న వారు రక్తదానానికి అర్హులు కారు.

హెపటైటిస్, మలేరియా, మీజిల్స్, మంప్స్, సిఫిలిస్ వ్యాధులతో బాధపడిన వారు 3-6 మాసాల తర్వాత దా నం చేయవచ్చు. సర్జరీ, రక్త మార్పిడి జరిగిన వారు 6-12 మాసాల తర్వాత దానం చేయవచ్చు. గర్భవతులు, పాలి చ్చే తల్లులు రక్తదానం చేయకూడదు. ఎందుకంటే వారిలో ఇనుప ఖనిజ నిల్వలు తక్కువ స్థాయిలో ఉంటాయి. శరీరంలో సుమారు 5.5 లీటర్ల రక్తం ఉంటుంది. దీని నుంచి దాత బరువును బట్టి 350-450 మిల్లీమీటర్లు రక్తాన్ని తీసుకుంటారు. కోల్పోయిన రక్త పరిమాణం 24 గంటల్లో తిరిగి వచ్చేస్తుంది.

ఈ వారం కథ

గతవారం తరువాయి

కాసుల జ్ఞానం

– ప్రొఫెసర్. ప్రభంజన్ యాదవ్, ఐఐఎస్



అది గమనించిన ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ మళ్ల ప్రశ్న అడగడానికి వెనక ముందాడుతాండు. జ్ఞానేశ్వర్ సున్నిత మనస్థితిని పసిగట్టిన మోహిని చీర కొంగుతో కండ్ల నీళ్ళు ఒత్తుకుంది.

నేను వుట్టింది ఎక్కువ కులంల. కానీ మాది చాల బీద కుటుంబం. మా తల్లిదండ్రులిద్దరూ అవిటి వాళ్ళు. మా అమ్మకు కుష్టువ్యాది. నాన్నకు గూని. ఇద్దరికీ సర్కార్ పించన్ వస్తది. పొద్దున బర్ల పాలు, సాయంత్రం గుడుంబా అమ్మకొని కాలం ఎల్లదీస్తున్నం. బర్లకొట్టంలనే బతుకుతున్నం అని తన దైన్యాన్ని కథనాత్మకంగా వివరించింది మోహిని.

మోహిని బతుకు చిత్రం చాలా హఎదయ విదారకం అనిపించింది ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ కు.

మరి అలాంటప్పుడు మళ్లా పెండ్లి చేసుకుంటేపోలే? అని ఓదార్పుగా అన్నడు ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్.

ఎవరైనా నా బిడ్డను చాది, చదివించి ప్రయోజకురాలిని చేస్తే నన్ను పెండ్లి చేసుకోకున్నా పర్వాలేదు, ఉంచుకున్న ఉంటా. కానీ ఈ రోజులల్ల అంత గొప్ప మనసున్న మారాజు ఎవరున్నరు? అని భావోద్వేగంగా అన్నది మోహిని.

ఆ మాటలు విన్న ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ మనసు కాస్త చలించింది. ఇద్దరి మధ్య మౌనమే సంభాషణ అయింది.

సార్ మీరేమి ఫీలవకండి. మీ పరిశోధనకు ఉపయోగ పడుతుందని భారత సమాజంల సగటుకన్నా దిగువన ఉన్న ఆడదాని పరిస్థితి వివరించిన. అంతే. మిమ్మల్ని ఆర్చుమని గానీ, తీర్చుమని గానీ చెప్పలేదు సార్ అని ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ సెంటిమెంట్ మీద దెబ్బకొట్టింది మోహిని.

మీ పరిస్థితి చూస్తే మీరూ ఒంటరే అనిపిస్తుంది. మీకు అభ్యంతరం లేకపోతె నాకు ఆశ్రయం ఇవ్వండి. మీకు అన్నీ సేవలు చేసి పెడుత. ఒక రకరంగా తోడూనీడగా ఉండొచ్చు అని మగవాని బలహీనత తెలిసిన మోహిని అడ్వాన్సు అయింది.

ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ ఐదేండ్ల ఒంటరితనం మోహిని ప్రతిపాదనను కాదనలేక పోయింది. కానీ ఆర్థిక సంబంధాలు మానవ సంబంధాలను, మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలను ఎట్లా ప్రభావితం చేస్తాయో ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ తెలుసు. అందుకే ఆమెకు తన గురించి, తన గతం గురించి చెప్పాలనుకున్నడు. నిశితమైన అభిప్రాయాలున్న ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ తన జీవితం, జీతం, బాధ్యతలనూ వివరించిండు.

సార్ మీ జీతం కాదు, నాకు జీవితం కావాలె అని మోహిని గట్ల జ్ఞానేశ్వర్ ను ట్రాప్ ల పడేసిన సంగతి వనజకు ఒక్కసారిగా సినిమా రీల్ లాగా కండ్లముందు కదలాడింది.

, , ,

నెలకు లక్షకు పైన జీతం, నిబద్ధత గల రచయిత సమాజంల మంచి పేరున్న జ్ఞానేశ్వర్ తో కూడా కలిసి ఉండలేక పోతివి. అక్రమ కేసులు పెట్టి సతాయిస్తుంటివి. ఎందుకే పాపం ఆయన్ని వదిలేయ్ అని ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ మీద జాలి చూపించింది వనజ.

వదలకపోతే ఒక్కన్నే పట్టుకొని ఉంటె, నా కాసుల పంట పండేదెట్ల అత్తా అని అతి తెలివిగా తిప్పుకుంట అంది.

బట్టలను మార్చినట్టు భర్తలను మారిస్తే ఎట్లనే పిల్ల అని పెద్దరికాన్ని ప్రదర్శించింది వనజ.

మార్పు సహజం అత్త. కాలంతో పాటు మనిషి వేషం మారింది. భాషా మారింది. గా మార్పులు చేయాల్సిన బాధ్యత మన ఆడోళ్ల పైనే ఎక్కువుంది అని ఆరిందాల చెప్తుతాంది మోహిని.

అవునా! భాష కూడా మారుస్తావా! అని ఆశ్చర్యంతో వనజ నోరేల్లపెట్టింది.

అవును భాష మన ఆడవాళ్ళ సొత్తు. అందుకే మాతఎ భాష అంటరు. పితఎస్వామ్యం ఉన్నా, పితఎభాష అనరు కదా!

భలే చెప్పినవ్ మోహిని. కాని ఆడది అబల అంటరు కదా అని సంశయం వెలిబుచ్చింది వనజ.

మొగోనికి ప్రపంచాన్ని పరిచయం చేసేది అమ్మ. ఆ తర్వాత భార్య వెనకాల వాడు ఒట్టి బొమ్మ. ఆడది లేకుండా మొగోడు ఒంటరిగా బతకలేడు అనితను గొప్ప విషయాన్నీ కనుగొన్నట్టు చెప్తాంది మోహిని.

అవున్లే ఆడదాని వెంట మొగోడు పడుతాడు. కానీ మొగోని వెనకాల ఆడది పడదు. ఆడ మగ ఉన్న అన్నీ జీవులు అంతే అని తాత్విక ధోరణిల అన్నది వనజ.

గా బలహీనతే నాలాంటి ఆడదానికి బలం. ఇక నీతి నిజాయితికి నిలువెత్తు పాతరే! కాసులు ఉన్నోణ్ణి చూసుకోవాలె. కావాలనుకున్నోనితో కులుకాలె. కాలు మీద కాలేసుకొని కూసోవాలె అంటూ నూతన సామాజిక విలువలకు ఆవిష్కరించినట్టు మాట్లడింది మోహిని.

తల్లి రొమ్ము చీకి బతకాలే, కానీ తండ్రి మరోటి చీకి బతకలేం కదా అని హితం పలికింది వనజ.

గట్ల అనుకుంట కుచోనికి సతీసావిత్రి, అనసూయల కాలం కాదిది. ఆశ, అసూయాలకు నిలువెత్తు రూపం ఆధునిక మహిళ. ఒక్క మొగనితో ఉంటె ఆశలు నెరవేరవు. మన కలలు కలలుగానే మిగిలి పోతయ్. అత్తా! గా భారతంల ద్రౌపదే మనకు ఆదర్శం కావలె అని మోహిని చెప్తాండంగానే......

అవునా! నీ విశ్వరూపం చుపిస్తున్నావ్ కదే మోహిని అని మనసుల అనుకుంటా ఆశ్చర్యంతో నోరేల్లపెట్టింది వనజ.

ఈ ఆధునిక భరతంలా ఒకడు బైక్ మీద డ్రాప్ చేస్తే, మరొకడు కారులో పికప్ చేసుకోవాలె. ఒకడు స్మార్ట్ ఫోన్ కొనిస్తే, మరొకడు బాలెన్స్ వేయించాలె. అట్టైనా మన ఆడోళ్ళు మిస్సిడ్ కాలే ఇవ్వలే. ఆ తర్వాత గంటల తరబడి మాటలతోనే మొగొన్ని మాయ చేయాలె అత్తా. కాలంతో మనమూ మారాలె. అప్పుడే ఆడోళ్ళకు నిజమైన విలువ అంటూ ఆధునిక మహిళోపదేశం చేసింది మోహిని.

, , ,

మోహిని మహిళల రక్షణ కోసం చేసిన చట్టాల్ల ఉన్న లొసుగులను ఆసరా చేసుకొంది. కొంత మంది పోలీస్ లకు ఉన్న బలహీనతలను ఉపయోగించుకొంది. కొంతమంది న్యాయవాదుల అవసరాలను సొమ్ము చేసుకొంది. నల్లగొండల వరకట్న వేధింవులు, సూర్యాపేటల గఎహహింస అక్రమ కేసులుపెట్టి ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ ను సతాయిస్తుంది మోహిని. కొలకత్తా నుంచి నల్లగొండ, సూర్యాపేట కోర్టులకు తిరుగుడు ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ కు బహు కష్టమైతాంది. అయినా ఏదోవిధంగా రెండు మూడు పేషిలకోసారి వస్తూ మేనేజ్ చేస్తాండు. ఎనిమిదేండ్లు గడిసింది. ఈ మధ్యల మోహిని కోర్టు పేషిలకు హాజరు అయితలేదు.

ఒక రోజు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ల అనుకోకుండ వనజ, ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ కలుసుకున్నరు.

సార్ మీకీ విషయం తెలుసా! మోహినికి మాయ రోగం వచ్చింది. మంచంలనే అన్ని అయితున్నై. చావు బతుకుల్ల ఉంది. చిల్లర తిరుగుళ్ళు మానకపాయే. ఎయిడ్స్ రోగం వచ్చిందట. మొన్నీమధ్యనే పోయి చూసొచ్చిన అని జ్ఞానేశ్వర్ కు వివరించింది వనజ.

అవునా...! తలకు పాసిన వెంట్రుక ఏ రేవుకు పోతేంది అని అన్నడు ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్.

అయినా ఎవరు తవ్వుకున్న గోతిల వాల్లే పడుతరు అన్నట్టయింది మోహిని పరిస్థితి. పావురంగా చూసుకునెటోళ్ళను పరేషాన్ చేసి, పైస కోసం వెంపర్లాడితే ప్రాణమే పోతాంది అని అన్నది వనజ.

మునీశ్వర్ డిలా మౌనంగా ఉన్నడు జ్ఞానేశ్వర్.

నన్ను చూడంగానే మోహినికి గుడ్లళ్ళ నీళ్ళు తిరిగినై. ఏదో అపరాధ భావం ఆమె కండ్లల్ల కనిపించింది అని వనజ చెప్తాంది....


ప్రాయచిత్తాన్ని మించిన పరిహారం ఏముంది అని ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ మనసుల అనుకుంటుండంగానే కొలకత్తా ట్రైన్ అనౌన్సుమెంట్ అయింది.

సరె వనజ వెళ్ళొస్త. అంతా మన మంచికే! అనుకుంటా విఐపి రెస్ట్ రూం నుంచి నెంబర్ వన్ ప్లాట్ ఫాం వైపు కదిలిండు ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్.

నెలకు లక్షకు పైన జీతం, నిబద్ధత గల రచయిత సమాజంల మంచి పేరున్న జ్ఞానేశ్వర్ తో కూడా కలిసి ఉండలేక పోతివి. అక్రమ కేసులు పెట్టి సతాయిస్తుంటివి. ఎందుకే పాపం ఆయన్ని వదిలేయ్ అని ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ మీద జాలి చూపించింది వనజ. వదలకపోతే ఒక్కన్నే పట్టుకొని ఉంటె, నా కాసుల పంట పండేదెట్ల అత్తా అని అతి తెలివిగా తిప్పుకుంట అంది.
బట్టలను మార్చినట్టు భర్తలను మారిస్తే ఎట్లనే పిల్ల అని పెద్దరికాన్ని ప్రదర్శించింది వనజ.
మార్పు సహజం అత్త. కాలంతో పాటు మనిషి వేషం మారింది. భాషా మారింది. గా మార్పులు చేయాల్సిన బాధ్యత మన ఆడోళ్ల పైనే ఎక్కువుంది అని ఆరిందాల చెప్తుతాంది మోహిని.
అవునా! భాష కూడా మారుస్తావా! అని ఆశ్చర్యంతో వనజ నోరేల్లపెట్టింది.
అవును భాష మన ఆడవాళ్ళ సొత్తు. అందుకే మాతఎ భాష అంటరు. పితఎస్వామ్యం ఉన్నా, పితఎభాష అనరు కదా!
భలే చెప్పినవ్ మోహిని. కాని ఆడది అబల అంటరు కదా అని సంశయం వెలిబుచ్చింది వనజ.

మోహిని మహిళల రక్షణ కోసం చేసిన చట్టాల్ల ఉన్న లొసుగులను ఆసరా చేసుకొంది. కొంత మంది పోలీస్ లకు ఉన్న బలహీనతలను ఉపయోగించుకొంది. కొంతమంది న్యాయవాదుల అవసరాలను సొమ్ము చేసుకొంది. నల్లగొండల వరకట్న వేధింవులు, సూర్యాపేటల గఎహహింస అక్రమ కేసులుపెట్టి ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ ను సతాయిస్తుంది మోహిని. కొలకత్తా నుంచి నల్లగొండ, సూర్యాపేట కోర్టులకు తిరుగుడు ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ కు బహు కష్టమైతాంది. అయినా ఏదోవిధంగా రెండు మూడు పేషిలకోసారి వస్తూ మేనేజ్ చేస్తాండు. ఎనిమిదేండ్లు గడిసింది. ఈ మధ్యల మోహిని కోర్టు పేషిలకు హాజరు అయితలేదు.

సూర్య బుడత



పేరు తెచ్చిన తంటా?

వెంకయ్య కి ప్రతీ సంవత్సరం తిరుపతికి వెళ్ళటం ఆనవాయితి, ఒక శుభ ముహూర్తాన స్వామి దర్శనం చేసుకోటానికి కుటుంబంతో తిరుపతికి పయన మయ్యాడు. వీరు వెళ్ళిన రోజు విపరీతమైన జనం గుడికి వచ్చారు, ఆ జనం గుంపులో భార్యకు కొడుకు గోవిందను జాగర్త గా చూసుకో అని అప్పగించాడు, తను కూతురు పద్మతో గుడికి వెళ్లారు. ఆ విపరీతమైన జనం తోపిడిలో తల్లి కొడుకు విడిపోయారు అయినా గోవిందా జాగర్త నన్నే చూస్తూ నడు, తొందర పడి గమ్మున ఎక్కడికి వెళ్ళకు అని మాటి మాటికి తల్లి గోవిందునితో అంటూనే స్వామి దర్సనం చేసుకొన్నారు. ఒక సందర్భంలో ఇద్దరి మద్య దూరం కంటికి కనిపించ నంత దూరం ఏర్పడింది. ఇక దర్శనం కాగానే గుడి ముందు బయటకు వచ్చి గోవిందా గోవిందా అంటూ అరవసాగింది. ఓ పావుగంట తరువాత వెంకయ్య కూతురు పద్మతో గుడి బయటకు వచ్చారు. భార్య ఒక్కతే గోవిందా గోవిందా అంటూ అరుస్తుంటే గుడిలో నుండి బయటకు వచ్చే భక్తులు కూడా గోవిందాకి వంత కలపసాగారు వారి గొవింద స్మరణకి తల్లి కి దుఖం ఆగక ఏడువు వచ్చింది. భక్తుల గోవిందుని నామం స్మరణకి, వెంకయ్య, కూతురూ గోవిందా నామంకి వంత పాడారు, తరువాత భార్య ద్వారా సంగతి తెలిసి, వెంకయ్య, కూతురు, భార్య ముగ్గురూ ఆ ప్రాంతం లో తిరుగుతూ గోవిందా అంటూ అరుస్తూ గోవిందుని కోసం వెతక సాగారు. ఓ గంట తరువాత మొత్తానికి గోవిందుని వెదికి పట్టుకోగలిగారు. వెంకయ్య, తిరుపతిలో జరిగిన సంఘటన తమ ఊరి వెంకటేశ్వర స్వామి గుడి పూజారికి చెప్పాడు, వెంకయ్యా నీకు ఒక మంచి సలహా ఇస్తాను, ఇక ముందు ఎప్పుడు తిరుపతి కి వెళ్ళాలన్నా ఇంటి నుండి బయలు దేరి, మరల ఇంటికి వచ్చే వరకు మీ అబ్బాయిని గోవిందా బదులు శ్రీనివాస్ అని పిలవండి, ఇంకో ముఖ్య విషయం ఏదైనా రద్దీ ప్రదేశాలకి వెళ్లే ముందుగానే అందరూ ఒక నియమం పాటించాలి, అదేమిటంటే, ఎవరు తప్పిపోయినా ముందుగానే నిర్ణయించుకొన్న ఏదో ఒక ప్రదేశం అది ఒక షాప్, చెట్టు, గేటు, బోర్డు అనుకోని అందరూ వచ్చేవరకు అక్కడే వుండాలి, అంతే గాని ఎక్కడ పడితే అక్కడ ఇతరుల గురించి వెతకకూదదు. అప్పుడు ఎటువంటి భయం, శ్రమ, ఆదుర్దా, టైం వృధా లేకుండా అందరూ చక్కగా ఆనందంగా ఎక్కడికైనా వెళ్ళచ్చు, ఈ సలహా పిల్లకే కాదు పెద్దవాలకి కుడా చక్కగా ఉపయోగ పడుతుంది. ఇక ముందు మీరు చెప్పినట్లే పాటిస్తా పూజారి గారు అని నమస్కారం పెట్టి ఆనందంగా ఇంటికి వెళ్ళాడు వెంకయ్య.

చామర్తి వెంకట రామ కృష్ణ , హైదరాబాద్

ఎన్ని అట్ట పెట్టెలు కావాలి?

ఒక అట్టపెట్టెలో 32 చెప్పులు పెట్టచ్చు, 192 జతల చెప్పులు పెట్టాలంటే ఎన్ని అట్ట పెట్టెలు కావాలి?

జవాబు: 1922 32 = 12

వురుషుల స్త్రీల పిల్లల సంఖ్య ఎంత?

ఒక ఫంక్షన్ లో 72 మంది పాల్గొన్నారు, అందులో వురుషుల కన్నా స్త్రీలు రెండురెట్లు, స్త్రీలకు ఒకటిన్నర రెట్లు పిల్లలు పాల్గొన్నారు. అయితే వారి సంఖ్య విడి విడి గా ఎంత?

జవాబు:: 12 పురుషులు, 24 స్త్రీలు, 36 మంది పిల్లలు

వాన్ లో ఎన్ని గ్లాసులు పెట్టారు?

ఒక రవాణాసరుకు డెలివరీ వాన్ డ్రైవర్ నిర్లక్ష్యానికి, 42 గ్లాసులు పగిలిపోయాయి. అవి ఆ వాన్ లో ఉన్న సరుకు లో 8 శాతం. అయితే ఆ వాన్ బయలు దేరే టప్పుడు మొత్తం ఎన్ని గ్లాసులు పెట్టారు?

జవాబు: 42 8 100 = 525

చామర్తి వెంకట రామ కృష్ణ
-201 మర్కజ్ మర్యాద అపార్ట్మెంట్స్
అడిక్మెట్, హైదరాబాద్ 500044

దారిని చూపండి




కోకో కోలా కథాకమామిషు..!

సమాజంలో కొన్ని సంపన్న వర్గాలు మంచి నీళ్ళు కూడా తాగడం మానేసి కోకోలా తాగుతున్న రోజులివి. మరీ అంతగా కాకపోయిన అన్ని తరగతులవారికీ కోకో కోలా అంటే పిచ్చి! ఈ కూల్ డ్రింక్ లో రసాయన ఎరువులు ఉన్నాయనీ అందువల్ల ఇది తాగితే ప్రమాదమని గతంలో పెద్దస్థాయిలో వార్తలొచ్చాయి. ఈ వార్తల్లో నిజాలున్నప్పటికీ మనం దీనిని తాగడం మానలేదు. ప్రపంచం మొత్తాన్ని ఇంత తీవ్రంగా బానిసలుగా చేసుకున్న ఈ శీతలపానియాన్ని డాక్టర్ జాన్ స్టిత్ పెంబర్ టన్ (1830-1888) అనే ఆయన కనిపె ట్టాడు. ఈయనది అమెరికాలోని అట్లాంటా లో ఉన్న జార్జియా టౌన్. వృత్తి రీత్యా ఫార్మాసిస్ట్ అ యిన పెంబర్టన్ రకర కాల పానియాలను తయారు చేస్తుండేవాడు. కోకా ఆకులను ఉపయోగించి అతడు తయారు చేసిన ఫ్రెంచ్ వైన్ ఆ రోజుల్లో చాలా ఆదరణ పొందింది. అయితే 1885లో అట్లాంటాలో ఫ్రెంచ్ వైన్ వంటి మత్తుపానియాలను నిషేధించారు. దాంతో పెంబర్టన్ రాబడిపోయింది. అప్పుడతడు మత్తు స్వభావం లేని కొత్త పానియాన్ని కనిపెట్టాలని నిశ్చయించుకున్నాడు. ఆ తర్వాత అతడు కోకా ఆకులకు, కోల నట్‌ను కలిపి, దానికి చక్కెర, సిట్రిక్ ఆసిడ్ మరికొన్ని సుగంధ ద్రవ్యాలను జత చేసి మే 8, 1886న కోకో కోలాను తయారు చేసి అమ్మడం మొదలె ట్టాడు. ఎంతో ప్రసిద్ధి పొందిన ఈ పానియాన్ని అతడు ఫ్రాంక్ రాబిన్సన్, డేవిడ్‌రో అనే మిత్రు లతో కలిసి తయారు చేసి అమ్మ డం మొదలెట్టడు.



ఆ తర్వాత ఆ మిత్రులతో గొడవ రావడంతో కోకా కోలా ఫార్ములాను వాళ్ళకు అమ్మే శాడు. ఇప్పుడు మనం తాగుతు న్న కోకో కోలాకు, పెంబర్టన్ ఒరిజినల్ కోకో కోలాకు రుచిలో ఎంతో మార్పు వచ్చింది. కాలా నుగుణంగా కోకో కోలా రుచి మార్చుకున్నా దాని 'ఫార్ములా' ఇప్పటికీ సీక్రెట్ గానే ఉంది.

రంగులు వేయండి



తేడాలు గుర్తించండి



చూడ్డానికి బొమ్మలు ఒకేలా ఉన్నా.. వీటిలో తేడాలున్నాయి. అవేంటో కనుక్కోండి చూద్దాం..!

ఒక పవిత్ర ప్రదేశంలో స్వచ్ఛంగా, తెల్లగా వెలిగే జ్యోతిలాంటిదే వయసు మళ్ళినవారి మొహంలో కనిపించే సౌందర్యం. -జోసెఫ్ కాంప్‌బెల్

వాత్సాయన



అమ్మాయిని చూస్తే.. అబ్బాయికి.. అబ్బాయిని చూస్తే అమ్మాయికి... కలిగేదే ఆకర్షణ. నచ్చినవారు కనిపిస్తే మది పులకిస్తుంది. మదనరాగం ఆలపిస్తుంది. స్త్రీ పురుషుల మధ్య ఇలాంటి ఆకర్షణ సహజసిద్ధం. కానీ.. ఓ మగాడికి. .మరో మగాడి మధ్యే ఆకర్షణ చిగురిస్తే.. అది ఏ బంధం... దాన్ని ఏమని పిలవాలి..? ఇప్పుడు మన చుట్టూ ఇలాంటి వారే పెరుగుతున్నారు.

మగవారు ఎందుకిలా మారుతున్నారు?

అందమైన అమ్మాయిని చూడగానే అబ్బాయి మనస్సు గాల్లో తేలిపోతుంది. మెచ్చినవాడు కంటపడితే అమ్మాయి ఊహాలోకంలోకి పరుగులు పెడుతుంది. అబ్బాయికి అమ్మాయి కావాలి.. అమ్మాయికి అబ్బాయి కావాలి. ఒకరికొకరు తోడు కావాలి. స్త్రీ, పురుషుల మనసులు కలిస్తే.. ఊహాలోకం నేలకు దిగివస్తుంది. వారిని ఏకం చేస్తుంది. అందరూ ఉన్నా.. వారిద్దరికీ ఏకాంత లోకమవుతుంది. స్త్రీ పురుషుల శరీరాల్లోనే ఓ అద్భుతమైన అయస్కాంతం ఉంటుంది. ప్రకృతి పులకరించినప్పుడు ఆ ఆకర్షణ పెరుగుతుంది. రెండు తనువులను ఏకం చేస్తుంది. సృష్టి ధర్మాన్ని కాపాడుతూ మరో జీవికి ప్రాణం పోసే మహాయజ్ఞం నిర్విఘ్నంగా సాగుతుంది.

సృష్టి ప్రారంభం నుంచి, కొనసాగుతున్న మహాప్రక్రియ ఇది. అందుకే.. స్త్రీ, పురుషుల మధ్య శృంగారం ప్రకృతి ధర్మమయ్యింది. కట్టుబాట్లకు లోబడి అది సాగితే ఎవరికీ ఇబ్బంది లేదు. కానీ, శృంగారంలో ఇప్పుడు ప్రకృతి విరుద్ధమైన పోకడలు ఎక్కువవుతున్నాయి. లైంగిక వాంఛలు తీర్చుకోవడానికి ఇంతకాలం.. స్త్రీనే కోరుకున్న పురుషుడు.. ఇప్పుడు మనసు మార్చుకుంటున్నాడు. తనలాంటి మరో మగాడితో గడపడానికి ప్రాధాన్యం ఇస్తున్నాడు. అదే.. మేల్ సెక్స్ విత్ మేల్. గా పిలిచే ఈ శృంగార పద్ధతి మన దగ్గర శరవేగంగా విస్తరిస్తోంది. అసలు మగాడితో మగాడికి అవసరం ఎందుకు వస్తోంది..?

మగాళ్లే కావాలి..

వాళ్లూ మగాళ్లే... అందరిలాంటి వారే. కానీ, శృంగారం విషయంలో మాత్రం వారి ఫీలింగ్స్ వేరు. తోడు కోసం తపించినా వారికి కావాల్సింది స్త్రీ సాంగత్యం కాదు. పురుష సంభోగం. తమలాంటి మగాళ్లతోనే ఏకాంతాన్ని కోరుకుంటున్నారు కొంత మంది మగాళ్లు.. ఆడవాళ్లను చూస్తే రాని ఫీలింగ్.. మగాళ్లను చూడగానే మదిలో మొలకెత్తుతాయి. వారితో కాసేపన్నా గడపాలన్న కోరిక పుడుతుంది. హోమోసెక్స్‌ను ఎంజాయ్ చేయడానికి తమలాంటి వారికోసం అన్వేషణ మొదలుపెడతారు. అలాంటి వారు తారసపడితే, వారికి బంగారు నిధి దొరికినట్లే. కొంత మంది స్త్రీలతోనూ శృంగారంలో పాల్గొంటున్నా.. మగాళ్లతో గడిపినప్పుడే అసలైన అనుభూతిని పొందుతామనుకుంటారు.

ప్రపంచవ్యాప్తంగా హోమోసెక్సువల్స్ పెరుగుతున్నారు. స్త్రీ, పురుషులు కలిసి జంటగా ఉండడం కన్నా, ఇద్దరు మగాళ్లే జంటగా ఏర్పడుతున్నారు. ఫారిన్ కంట్రీస్‌లో ఇలాంటి వారికి ఆదరణ కూడా లభిస్తుండడంతో, ఈ ధోరణి మరింతగా పెరుగుతోంది. మన దగ్గర కూడా ఎంతో కాలంగా ఇలా మగాళ్లనే కోరుకునే మగాళ్లున్న ప్పటికీ, వారి సంఖ్య ఈ మధ్యే వేగంగా పెరుగుతోంది. ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ చేసిన సర్వే ప్రకారమే.. రాష్ట్రంలో పురుష స్వలింగ సంపర్కుల సంఖ్య 60 వేలు. ఇది అధికారికంగా గుర్తించిన సంఖ్య మాత్రమే. బయటపడకుండా.. గుట్టు చప్పుడుగా స్వలింగ సంపర్కాన్ని కొనసాగిస్తున్న వారు లక్షమందికి పైగా ఉండొచ్చన్నది స్వచ్ఛంద సంస్థల అంచనా.

మిగతా వచ్చేవారం




సర్వాంతర్యామి జ్యోతిష్యం

తూర్పు-పడమర

క్రిందటి వారం మనం కర్మ యోగం గురించి చెప్పు కొన్నాం కదా ఇంకొంత వివరణ. అసలు కర్మ యోగం అంటే ఏమిటి? కర్మ అంటే కర్తవ్యం లేదా పని. హితాహితాలను పక్కన పెట్టి మన కర్తవ్యాన్ని మనం నిర్వర్తించటమే కర్మయోగం. విధినియమాన్ని అంగీకరించి కర్తవ్యకార్యాన్ని ముందుకు నడిపించటమే ప్రధాన ఆశయం. దేవుని ఆజ్ఞగా మన కర్తవ్యాన్ని చేయాలి. అప్పుడు మాత్రమే మన కర్మ (కర్తవ్య) ఫలితాన్ని సంపూ ర్ణంగా పొందగలుగుతాం. ధర్మ పూర్వకంగా చేసే కర్మకు పాపపుణ్యాల ప్రశక్తి వుండదు. ఉదాహరణకి మహా భారతంలోని భీష్మాచార్యుడు కర్మయోగి. కర్మ యోగి కాబట్టి కర్మ సిద్ధాంతాన్ని నమ్మినవాడు కాబట్టి అన్నీ తెలిసి వుండి కూడా కర్మపాలన కోసం పాండవ వీరులతో యుద్ధం చేసాడు. ధర్మపాలన కృష్ణుని మతమైతే కర్మ పాలన భీష్ముని మతం. విధివ్రాతను కూడా మనం కర్మ అంటూ వుంటాం. అలా అని కర్తవ్యాన్ని విస్మరించి విధివ్రాత అనుకుంటూ కూర్చోవటం కర్మయోగం కాదు.

కర్మణ్యే వాధికారస్తే మాఫలేషు కదాచన
మా కర్మఫల హేతుర్భూ: మాతే సంగోస్త్వ కర్మణి

అని భగవత్గీతలో చెప్పబడింది.



ఇక జ్యోతిష్యంలోకి వస్తే పూర్వ జన్మలో చేసిన కర్మ ఫలితాన్ని ఇప్పుడు మనం అనుభవిస్తున్నాం.

అవశ్యమను భోక్తవ్యం గతం జన్మ శుభా శుభం అని కదా శాస్త్ర వచనం. అయితే ఇంతకు ముందు చెప్పుకున్నట్లు ప్రారబ్ద కర్మ అనుభవించక తప్పదు అనుకున్నపుడు జ్యోతిష్య మెందుకు. ఎందుకంటే ఆ సమయా సమయా లను గుర్తించి తగిన ప్రత్యామ్నాయాలు చేసుకోవచ్చు. వీలునుబట్టి దుష్కర్మను సత్కర్మగా మార్చుకోవచ్చు. అదీ కాకుంటే దానిని తట్టుకోగలిగే ఆత్మస్థైర్యాన్ని సంపాదించు కోవటానికి తగు చర్యలు తీసుకొని తీవ్రతని తగ్గించు కోవచ్చు. ఇంక ఆగామి కర్మని పూర్తిగా సత్కర్మగా మలచు కోవచ్చు. కనుకనే జ్యోతిషం శాస్త్రమైంది. ఈ జ్యోతిష్యాన్ని క్షుణ్ణంగా తెలిసుకోగలగాలి.

జ్యోతిశ్చక్రం గురించి పురాణాలలొ చక్కగా చెప్పబడింది.

వాయుపురాణంలో:శ్లో : నక్షత్ర, చంద్ర, సూర్యశ్చ గ్రహస్తారా గణైస్సహ ఉన్ముఖాభి ముఖాః సర్వే భచక్ర భూతాశ్రీత దివిధువేణాధిష్టితాస్సర్వ ధ్రువమేవ ప్రదక్షిణం.

అశ్వన్యాది నక్షత్రములు సూర్యాది సప్త గ్రహములతో కూడి ద్వాదశ రాశ్యాత్మక భచక్రం ధ్రువ నక్షత్రమునకు ప్రదక్షిణము చేయుచున్నదని భావం. ఇక కూర్మ పురాణంలో సూర్యచంద్రుల కిరణములు యెంత వరకు ప్రసరిస్తాయో అంతమేర భూలోకమని, భూమినుంచి సూర్యుని వరకు గలది భువర్లోకం అక్కడ నుండి ధ్రువ మండలం వరకూ వున్నది సువర్లోకం.

భూమికి లక్షయోజనాలలో భానుమండలం వుంది. దానికి లక్షయోజనాల దూరంలో చంద్రమండలం అక్కడికి లక్ష యోజనాలలో నక్షత్రమండలం అక్కడ నుండి రెండు లక్షలలో బుధుడు, అతనికి రెండు లక్షలలో శుక్రుడు తరువాత రెండులక్షలలో కుజుడు, అక్కడ నుంచి రెండు లక్షలలో గురువు, గురువుకు రెండు లక్షలలో శని వుంటారు. నక్షత్ర మండలంపైన శని, గురు, అంగారక గ్రహాలు మందగతిని సంచరిస్తుంటాయి. నక్షత్రమండలం దిగువ సూర్య, చంద్ర, బుధ, శుక్రులనే నాలుగు గ్రహాలు ప్రవర్తిల్లుతుంటాయి. ఇవి చాల వేగవంతమైనవి అని వివ రించబడింది.

ఇక మన ఖగోళ విజ్ఞానానికి వస్తే సౌర కుటుంబం : సూర్యుడు అతని చుట్టు తిరిగే గ్రహాలు ఉపగ్రహాలు మొదలైన వాటన్నిటిని కలిపి సౌర కుటుంబం అంటారు. వీనిలో సూర్యుడు ఒక నక్షత్రం. సూర్యుని చుట్టు గ్రహాలు తిరుగుతాయి. అవి వరుసగా బుధుడు, శుక్రుడు, భూమి, కుజుడు, గురువు, శని, యురేనస్, నెప్ట్యూన్, ప్లూటో గ్రహాలు. రాహు కేతువులు చాయాగ్రహాలు. చంద్రుడు భూమి చుట్టు తిరిగే ఉపగ్రహం. ఇతర గ్రహాలకి కూడా ఉపగ్రహాలున్నాయి. అవి తరువాత వివరిస్తాను.

సూర్యునికి భూమికి మధ్యలో వున్న గ్రహాలను అంతర్ గ్రహాలు (Interior Planets) అంటారు. అవి 1. బుధుడు, 2. శుక్రుడు

భూకక్ష్య తరువాత కక్ష్యల్లో వుండే గ్రహాలని (Superior Planets/Exterior Planets) బాహిర్ గ్రహాలంటారు. అవి 1. కుజుడు, 2. గురువు, 3. శని, 4. యురేనుస్, 5. నెప్ట్యూన్, 6.ప్లూటో.

రాహు కేతువులు చాయాగ్రహాలు. :గ్రహ భ్రమణ-పరిభ్రమణ కాలాలు:

1. సూర్యుడు : గెలాక్సీలో సెకనుకు 135 మైళ్ళ వేగంతో తిరుగుతూ 225 మిలియన్ సంవత్సరాలకు ఒక పూర్తి భ్రమణం చేస్తుంది. ఈ గ్రహపరిధి 8,65,000 మైళ్లు. ద్రవ్యరాశి భూమికన్నా 3,30,000 రెట్లు ఎక్కువ. సూర్యునిలోని న్యూక్లియర్ చర్యవల్ల హైడ్రోజన్ హీలి యంగా మారడం వల్ల సెకనుకు 4 మిలియన్ టన్నుల ద్రవ్యరాశిని కోల్పోతోంది.

డా. వి.వి. రవి – వి. భానుమతి,
హైదరాబాద్. సెల్ నం. 95732 51184

జాతకం

ప్రతిదినం సూర్యోదయ, సూర్యాస్తమయ కాలాన్నిబట్టి ఒక గంట కాలం కలుపుకొని ఫలం చూడాలి. సూర్యోదయ, సూర్యాస్తమయ మధ్య కాలాన్ని 12చే భాగించగా ఎంతకాలం (టైమ్) వచ్చునో చూసుకుంటూ 12 కాలాలు చూసి ఫలాన్ని తెలుసుకోవాలి. అలాగే రాత్రి కాలం ఫలాన్ని చూసుకోవాలి. ఈ హోరా కాలము ఆపద అనే సముద్రాన్ని దాటించే పడవ వంటిది. ప్రయాణకాలంలో మంత్రిలాగా ఆలోచనలను తెలుపుతుంది. దీనికి మించిన శాస్త్రమే లేదంటారు పెద్దలు. ప్రతిరోజూ దీన్ని చూసి ప్రయాణించడం సమస్త కార్యాలు చేయం శుభం. శుభగ్రహ హోరలు శుభాన్ని, పాపగ్రహ హోరలు పాప ఫలాన్ని ఇస్తాయి.

హోరకాలంలో ఏం చేయొచ్చంటే

రవి: దావాలు, అప్పీళ్ళు చేయడానికి, ఉత్తరాలు, దస్తావేజులకు, నోట్లు వ్రాయడానికి, సన్మానాలు కోరడానికి, కొనుటకు, తిరుగుటకు, ఉద్యోగం కొరకు అప్లికేషన్ పెట్టటానికి మంచిది. న్యాయ మైన పనులకు, రాజకీయ వ్యవహారములు, అధి కారులను కలుసుకోవడానికి, ఉద్యోగ ప్రయ త్నాలు, వ్యవహారాలకు మంచిది.

చంద్ర: గృహారంభం, గృహప్రవేశం, నగలు ధరించడం, ఒకరివద్ద క్రొత్తగా ప్రవేశించడా నికి, వ్యవసాయారంభం, తోటలు పాతడానికి, స్త్రీ సౌఖ్యం పొందటానికి, గొప్పవారిని దర్శించటా నికి, నీటి ప్రయాణం చేయడానికి, కొత్త పాత్రల్లో భుజించడానికి మంచిది. నౌకాయానం, వ్యాపా రులు ఉప్పు, ప్రత్తి, వెండి, కంచు, పశువులు, బెల్లం, పంచదార మొదలగు తెల్ల రంగు వస్త వులు కొనుటకు మంచిది.

కుజ: పాప గ్రహం. కష్టనష్టాలు, చిక్కులు కలు గుతుంటాయి. ఏ మంచి పని ఆరంభించకూ డదు. విఘాతం, రక్త దర్శనం అవుతుంది. యుద్ధాలకు, సాహస కృత్యాలకు, భూ సంబం ధమైన విషయాలు మాట్లాడుకోవడానికి, సువర్ణ, తామ్ర, కంబళ, రస మొదలయిన వస్తువులు కొనడానికి మంచిది. ఇందుకు సంబంధం చిన వ్యాపారాలకు కూడా మంచిది.

బుధ: నూతన వర్తకం, దానికి సంబంధించిన వ్యాపారాలకు, విద్యకు సంబంధించిన పను లకు, సమస్త శుభకార్యాలకు, దస్తావేజులు మొదలైన వ్రాత పనులకు మంచిది. నూతన వ్యాపారం, ఆటలు, అప్పుతీర్చడం, ముద్రణ, సువర్ణం, వస్త్రాలు, ప్రత్తి, నూలు, చర్మం మొద లగు వ్యాపారాలకు మంచిది.

గురు: పిల్లలకు సంబంధించిన ఉయ్యాలలో పెట్టడం, ముక్కు చెవులు కుట్టడానికి, శుభాలకు, గొప్పవారిని దర్శించి బహుమతులు పొందడా నికి. ఉద్యోగ సంబంధమైన విషయాలు, బాకీ లు వసూలు చేయడానికి, ఏ వస్తువైనా కొనడా నికి, లాటరీ, పజిల్స్ వేయడానికి, నూత న వస్త్రాలు ధరించడానికి, విద్యాసం బంధమైన సర్వ కార్యాలకు మంచిది. వివాహం, ఉప నయనం, అప తేవడం, తీర్చడం, గ్రంథ రచన, ఉద్యోగంలో చేరడానికి, స్త్రీ సౌఖ్యానికి మంచిది.

శుక్ర: సం బం ధాలు నిశ్చయించ డానికి, సంత కాలు పెట్ట డానికి, ఔషధ సేవకు, స్త్రీ లతో మెల గడానికి, రై లు ప్రయాణా నికి, నూతన వస్త్రాలు ధరిం చడానికి, సమస్త శుభకార్యాలకు, నిశ్చ య తాంబూలాలకు మంచిది. ను వ్వులు, నూనె, మినుములు, ఇనుము, నేతి వస్తు లు మొదలగు వ్యాపారాలకి మంచిది.



శని: భూమి అమ్మడానికి చాలా మంచిది. తైల సంబంధ వ్యాపారాలకు శుభం. మిగ తా ఏ వ్యాపారాలకు పనికి రాదు. మద్య శాల (వైన్స్ షాపు) ఆరంభానికి, చౌర్యం, పోగాకు, దున్నలకు కాడిగట్టడం, తైల వ్యాపా రాలు, గానుగ వేయడం, నీచ వృత్తికి మంచిది.

తారాబలము...

జన్మ నక్షత్రము నుండి నిత్య నక్షత్రము వరకు గణన చేసి 9 చే భాగించగా శేషము 1. జన్మ తార, 2. సంపత్తార, 3. విపత్తార, 4. క్షేమతార, 5. ప్రత్యక్తార, 6. సాధనతార, 7. నైధనతార, 8. మిత్రతార, 9. పరమ మిత్రతార అగును. 2,4,6,8,9 తారలు శుభప్రదములు. 1,3,5,7 తారలు అశుభ ప్రదములు. జన్మతార యందు 3వ పాదము, విపత్తారయందు 1వ పాదము, ప్రత్యక్తారయందు 4వ పాదము నైధన తార యందు 2వ పాదము అశుభకరములు. కావు న ఈ పాదములను కాక మిగిలిన వాటిని దాన పూర్వకముగ గ్రహించవచ్చును.

తారా ఫలితములు... 1. **జన్మతార:** దేహపీడ, కార్యహాని, చికాకులు.

2. **సంపత్తార:** ఆర్థిక సదుపాయం, బాకీల వసూలు, ఋణ సౌకర్యం, ఋణతీర్మాణం, బ్యాంకు వ్యవహారాలు, కొనుగోళ్ళు, వ్యాపార వ్య వహార లాభం, వస్తుప్రాప్తి సౌఖ్యం, మనోవి కాసం, ప్రయోజనసిద్ధి.

3. **విపత్తార:** ఆపద, అపాయం, గాయాలు, శ్ర మ, నిర్బంధం, అనారోగ్యం, ఆందోళన, భయం, ఆటంకం, నష్టం, అవమానం, చిక్కులు, కష్టాలు, ప్రమాదాలు.

4. **క్షేమతార:** ఆరోగ్యం, సౌకర్యం, రక్షణ, భద్రత, ప్రయాణం, కష్ట విమోచనం, కార్యాను కూలత, శ్రేయోభిలాషుల సహకారం, నిర పాయ స్థితి, శుభకార్యం, నూతన కార్యా రంభం.

5. **ప్రత్యక్ తార:** ఆశాభంగం, విపరీతాలు, దుఃఖం, నిరాశ, కార్యభంగం, ఆటంకాలు, ఓటమి, అవమానం, నష్టం, కష్టం, మనోవ్యాకులత.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....

పుట్టిన తేదీ : ....

పుట్టిన సమయం : ....

పుట్టిన ఊరు (మండలం) : ....

ప్రశ్న : ....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

SPR publications, Surya Soudha,
Plot.No: 185, M.C.H. NO.258/1/185,
siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City,
Hyderabad - 500 072.

2-7-2017 నుండి 8-7-2017 రాశిఫలం




మేషం: Aries (అశ్విని, భరణి, కృత్తిక - 1) మీ వ్యాపకాలు తగ్గించుకుని కుటుంబ విషయాలపై దృష్టి సారించాలి. గృహంలో చేయు మార్పులు చేర్పులు అనుకూలిస్తాయి. స్త్రీలకు టీవీ చానెళ్ల నుంచి ఆహ్వానం, బహుమతులు అందుతాయి. బాకీలు, ఇంటి అద్దెలు లౌక్యంగా వసూలు చేసుకోవాలి. ఉపాధ్యాయులకు యాదృచ్ఛికంగానే దుబారా ఖర్చులు పెరుగుతాయి.



వృషభం: Taurus (కృత్తిక - 2,3,4, రోహిణి, మృగశిర - 1,2):: ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి గుర్తింపు లభిస్తుంది. శాస్త్ర, సాంకేతిక రంగాల వారికి సదావకాశాలు లభిస్తాయి. సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావొచ్చు. వ్యాపార వ్యవహారాల్లో జాయింట్ సమస్యలు రావొచ్చును. కొంతమంది మీ బలహీనతలను కనిపెట్టి లబ్ధిపొందాలని యత్నిస్తారు.




మిథునం: Gemini (మృగశిర -3,4 ,3,4, ముక్కుసూటిగా పోయే మీ తీరు విమర్శలకు దారితీస్తుంది. గణిత, సైన్సు రంగాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. కొన్ని సందర్భాల్లో రిస్క్ తీసుకోవాల్సి వచ్చినా చివరకు మంచే జరుగుతుంది. ముఖ్యుల కోసం ధనం బాగుగా వెచ్చిస్తారు. వ్యాపారాభివృద్ధికి ఆర్థిక సంస్థల నుంచి రుణం మంజూరవుతుంది.



కర్కాటకం: Cancer (పునర్వసు -4, వాతావరణంలో మార్పు వల్ల స్త్రీ ఆరోగ్యంలో స్వల్ప తేడాలుంటాయి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. దైవ, సేవా కార్యక్రమాల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల మేలే జరుగుతుంది. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో ఒత్తిడి, చికాకులు తప్పవు.



సింహం: Leo (మఖ, పుబ్బ, ఉత్తర -1): ఆర్థికంగా ఎదగటానికి మీరు చేసే యత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ద్విచక్రవాహనంపై దూర ప్రయాణాలు శ్రేయస్కరం కాదని గమనించండి. కుటుంబ సమస్యలను పట్టించుకోకుండా ఇతరులకు సహాయం చేస్తారు. స్థిరాస్తి అమ్మకం విషయంలో పునరాలోచన మంచిది.




కన్య: Virgo (ఉత్తర - 2,3,4, హస్త, చిత్త -1,2): ఉద్యోగస్తులకు అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. మీ అవసరాలకు కావలసిన ధనం సర్దుబాటు కాగలదు. మీ ఆశయాలకు, అభిరుచులకు తగిన వ్యక్తులతో సంబంధాలు బలపడతాయి. ఒక స్థిరాస్తి అమర్చుకోవాలనే ఆలోచన స్ఫురిస్తుంది. సంఘంలో మీ మాటకు మంచి గుర్తింపు, రాణింపు పొందుతారు.



తుల: Libra (చిత్త -3,4, స్వాతి, విశాఖ -1,2,3) మీ మంచితనమే మీకు శ్రీరామరక్షగా ఉంటుంది. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలలో జయం చేకూరుతుంది. విద్యార్థులు బజారు తినుబండరాలు భుజించటం వల్ల అస్వస్థతకు లోనవుతారు. సొంత పరిజ్ఞానంతో మందులు వేసుకోవడం మంచిది కాదు. రవాణ రంగాల వారికి ఇబ్బందులు అధికమవుతాయి.



వృశ్చికం: Scorpio (విశాఖ -4 అనూరాధ, జ్యేష్ఠ)అనూరాధ, జ్యేష్ఠ)బ్యాంకుల్లో మీ పనులు స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. రాజకీయ రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. పెద్దల సహాయంతో ఒక సమస్యను అధిగమిస్తారు. అధికారులు, తోటి ఉద్యోగులతో సత్సంబంధాలు నెలకొంటాయి. ఏదైనా అమ్మకానికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి.



ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ -1): రాజకీయనాయకులకు అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. నిరుద్యోగులకు బోగస్ ప్రకటనలు, అపరిచితుల పట్ల అప్రమత్తత అవసరం. వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులను ఎదుర్కొంటారు. మొక్కుబడులు చెల్లిస్తారు. ఇతరుల సలహా కంటే సొంత నిర్ణయాలే మేలు. రావలసిన ధనం ఆలస్యంగా అందుతుంది.



మకరం: Capricorn (ఉత్తరాషాఢ -2,3,4, శ్రవణం, ధనిష్ఠ -1,2): తాపి పనివారికి లాభదాయకంగా ఉంటుంది. ఎవరికైనా ధన సహాయం చేసిన ధనం తిరిగి రాజాలదు. ప్రయాణాలు అనుకూలిస్తాయి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోండి. సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించుకోవడం శ్రేయస్కం. అతిథి మర్యాదలు బాగుగా నిర్వహిస్తారు.



కుంభం: Aquarius (ధనిష్ఠ-3,4, శతభిష, పూర్వాభాద్ర-స్టేషనరీ, ప్రింటింగ్ రంగాలవారికి సదావకాశాలు లభిస్తాయి. కొన్ని విషయాల్లో ఓర్పును కోల్పోతారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. దూర ప్రయాణాలలో వస్తువుల పట్ల మెళకువ అవసరం. ఉద్యోగస్తులకు పనిభారం అధికమవుతుంది. స్త్రీలకు ఇరుగుపొరుగు వారితో మనస్పర్థలు తలెత్తుతాయి.



